జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :160 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 10 ఏప్రిల్ 2026








'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. విభజన కంటే వైసీపీ పాలనలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందన్నారు. వైసీపీ హయాంలో మహిళలకు రక్షణ లేదన్నారు.

# ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నాం

- 21 నెల్లోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాం
- జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయి
- విభజన కన్నా జగన్ వల్లనే ఎపి నష్టపోయింది
- 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో సిఎం చంద్రబాబు
- బాపట్ల జిల్లా సూరేపల్లిలో పట్టా పుస్తకాలు అందచేత

2లో..

'పట్టా పుస్తకంపై జగన్ ఫొటో వేసుకున్నారు.. ఆస్తి మీది.. ఫొటో ఆయనది' అని విమర్శించారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. గత పాలకులు చేసిన పనులు చూసి తనకే మతిపోయిందని సీఎం అన్నారు. నూటికి 90శాతం రెవెన్యూ సమస్యలపైనే అర్జీలు వచ్చేవన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.



## మూడు రాజధానులంటూ రుషికొండను మింగారు

అమరావతి: వైఎస్సార్ తన జీవిత కాలం వ్యతిరేకించిన బీజేపీకి దత్తపుత్రుడుగా జగన్ మారారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షు రాలు షర్మిల షాకింగ్ కామెం ట్స్ చేశారు. ఇదేనా వారస త్వం అంటే అని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో మూడు రాజధానుల పేరుతో రుషికొండ మింగేసి సొంతానికి ప్యాలెస్‌లు కట్టుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు 'మావిగన్ జోకర్'గా జగన్ మిగిలారని సెటైర్లు గుప్పించారు. సంక్షేమానికి సారథి దివంగత నేత వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన ప్రతీ పథకం ప్రజల కష్టం, కన్నీళ్ల నుంచి పుట్టిందేనని వ్యాఖ్యానించారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ నాయకుడు, మా నాన్న వైఎస్సార్ ప్రజాప్రస్థానం తెలుగు ప్రజల గుండెల్లో ఈరోజుకి పదిలమని షర్మిల చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 9, 2003లో చేవెళ్ల నుంచి ఇచ్చాపురం దాక ప్రజాహితమే పరమావధిగా వైఎస్సార్ చేపట్టిన1457 కిలోమీటర్ల పాదయాత్ర సాగిందని తెలిపారు. ఈ పాదయాత్రకు 23 ఏళ్లని చెప్పారు. వారసులమని చెప్పుకునే జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ పేరును వాడుకున్నారు తప్పితే.. ఆయన ఆశయాలకు వారసులు ఎందుకు కాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. వైసీపీలో నిజంగా వైఎస్సార్ ఐడియాలజీ ఉంటే జగన్ సీఎం అయ్యాక కూడా వైఎస్సార్ జలయజ్ఞాన్ని ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు.

## వైఎస్ మరణం వేళ .. సిఎం పదవి కోసం ఎత్తులు

- ఆనాడు సంతకాల సేకరణలో జగన్ బిజీ
- బొత్స కూడా వైఎస్ మృతిపై అనుమానించారు
- ఒక్క అవకాశం అంటూ రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారు
- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు



2లో..

## వైఎస్ గురించి ఎందుకు మాట్లాడుతారు



2లో..

- అమరావతి గురించి మాట్లాడుకోండి
- అచ్చన్నాయుడు వ్యాఖ్యలు అహంకారపూరితం
- మండిపడ్డ మాజీమంత్రి బొత్స సత్యనారాయణ



2లో..

## జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

- గతంలో కెసిఆర్ పాలనను విమర్శించింది మరిస్తే ఎలా
- పొంగులేటిపై ఆరోపణలు కాదు..దమ్ముంటే చర్చకు రావాలి
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు.

## వరి కొనుగోలు

### మరో 2 నెలలు పెంచాలి



కేంద్రానికి మంత్రి ఉత్తమ్ లేఖ


హైదరాబాద్: వరి కొనుగోలు సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాసారు. ఈ సీజన్‌లో మరో రెండు నెలల గడవు పెంచాలని కోరారు. రబి 2024-25కు 5 లక్ష మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ టార్గెట్ పెట్టాలని..ఎఫ్‌సీఐ రా రైస్ టార్గెట్ తగ్గించాలని సూచించారు మంత్రి ఉత్తమ్. 8.45 లక్ష మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీ ఇంకా పెండింగ్ ఉందని.. ఇప్పటికే గడువు ముగిసిన క్రమంలో మరో 60 రోజులు గడువు పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఐదు శాతం బ్రోకెన్స్‌తో బాయిల్డ్ రైస్ సరఫరాకు మిల్లర్ల అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు. 2025-26కు బాయిల్డ్ రైస్ టార్గెట్ 20 నుంచి 40 ఒఓ÷ులకు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన ఉత్పత్తికి సరిపడా టార్గెట్లు లేవని రాష్ట్రం ఆందోళనలో ఉందని అన్నారు. కేంద్రం టార్గెట్లు తగ్గించడంతో నిల్వలు పెరుగుతున్నాయని.. రైతులకు భరోసా కల్పించేందుకు నిరంతర కొనుగోలు అవసరం ఉందని.. అదనపు ప్యాడీతో రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు.

# పొంగులేటి కాదు..పొంగులూటీ



వనపర్తి: పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. నిజాలు దాచి అబద్దాలు మాట్లాడారని ఆగ్రహించారు. ఆయన మాటలు వింటే.. ఆయన ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్థమవుతోందని అన్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇదివరకు బాంబులు పడతాయని చెప్పి ఏడాది దాటింది.. అవి తుస్సుమన్నాయని సెటైర్లు గుప్పించారు. ఆయనలో సరుకు లేనందునే తిట్ల దండకం అందుకున్నారని ధ్వజమెత్తారు. పిట్ట కథలు.. తిట్లు.. ఆయన ఆయాసం.. అన్నీ చూశామని విమర్శించారు. ఆయనతో పాటు సహచర మంత్రుల అవినీతి చిట్టా కూడా చదివారని ఎద్దేవా చేశారు. గురువారం వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్‌లో హరీశ్‌రావు పర్యటించారు. గొల్లపల్లి రిజర్వాయర్ వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, మల్లు భట్టి విక్రమార్క, సీఎం సోదరుల అవినీతి బాగోతాన్ని పొంగులేటినే బయట పెట్టారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆయన పొంగులేటి కాదు పొంగులూటీ అని వ్యంగ్యంగా మాట్లాడారు. ఆయన క్రషర్‌లో జరిగిన అవినీతిని సీఎం రేవంత్‌రెడ్డినే స్వయంగా బయటపెట్టారని ఆరోపించారు. ప్రతిపక్షం కాదని.. తామే అన్ని విషయాలు వెలుగులోకి తెస్తామని అసెంబ్లీలోనే సీఎం చెప్పారని అన్నారు. సీఎం ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు వెళ్లి.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అనుమతులు లేవని నివేదిక ఇచ్చారని ప్రస్తావించారు. మరి అధికారులు, సీఎం చెప్పింది తప్పా.. పొంగులేటి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు. ఇదంతా మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నమని ఆరోపించారు. తాము ఈ విషయాన్ని లేవనెత్తిన తర్వాతనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన కంటైనర్‌పై రంగు వేసి, కాంగ్రెస్ జెండా తీసేశారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నాదర్‌గుల్ భూములను 22 ఏ లో పెట్టి రక్షించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఈ భూములను ఎందుకు దాస్తున్నారని.. వీటి గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవి ప్రభుత్వ భూములని ఆర్డీఓ కోర్టులో చెప్పారని.. మరి ఎందుకు అక్కడి భూమిలో రోజుకొక కొత్త బోర్డు వెలుస్తోందని నిలదీశారు. ఇవి ప్రభుత్వ భూములు అయితే ఆక్రమణదారులపై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని అడిగారు. రెవెన్యూ మంత్రిగా పొంగులేటి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రా పంపించి, కాంపౌండ్ వాల్ కూలగొట్టి, ఆక్రమణలను కూల్చి రేవంత్‌రెడ్డి సర్కార్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హరీశ్‌రావు సవాల్ విసిరారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బాంబులు తుస్సుమన్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మా మంత్రి కంపెనీలో జరిగిన అవినీతిని మా అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో సీఎం చెప్పారు. అనుమతులు లేకుండా నడుపుతున్నారని రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారు. అంటే సీఎం చెప్పింది తప్పా.. మంత్రి పొంగులేటి చెప్పింది తప్పా.. అదేంటో తెలియాలన్నారు. నాలుగు శాఖల అధికారులు మూడుసార్లు నోటీసులు ఇచ్చారు. నీ కంపెనీకి మైన్ లేదని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదు. సీఎం తప్పు చెప్పారని మంత్రి పొంగులేటి ఎందుకు చెప్పలేదు. నువ్వు పొంగులేటి కాదు.. పొంగులూటీ అని దుయ్యబట్టారు. రెండున్నరేళ్లుగా ఎందుకు భూమిని స్వాధీనం చేసుకోలేదు. ప్రభుత్వ భూమి అయితే స్వాధీనం చేసుకోకుండా హైడ్రా ఏం చేస్తుంది. పేదల ఇళ్లపైకేనా హైడ్రా వెళ్తుందని హరీశ్ రావు ప్రశ్నించారు.

# రేవంత్ కన్నా...కెసిఆర్ పాలనే బెటర్



జగిత్యాల:రేవంత్ రెడ్డి పాలన కంటే కేసీఆర్ పాలన బాగుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నట్లు స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... నష్టపోయిన ప్రతి రైతును గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుందని ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతోందని విమర్శించారు. ఉద్యోగులు, నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రజలు ఆశించిన పాలన రాలేదని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రేవంత్ పాలన చూసిన తర్వాత కేసీఆర్ పాలనే బాగుందని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. జాతీయ స్థాయిలో బీజేపీ బెటర్ అని.. రాష్ట్ర స్థాయిలో కేసీఆర్ మెరుగైన నాయకుడని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కేసీఆర్ వల్లే సాధ్యమైందని గుర్తు చేశారు. జీవన్ రెడ్డి వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇదిలావుంటే 13న జగిత్యాలలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందని సమాచారం. కేటీఆర్ జగిత్యాలలో జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి పార్టీలోకి అధికారికంగా ఆహ్వానించనున్నారు. జీవన్ రెడ్డి గతంలో కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడిగా, మంత్రిగా పని చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ నుంచి జగిత్యాలకు బయల్దేరారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఆయన నివాసంలో కలవనున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలకున్నాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి రానున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది. కాగా, కేటీఆర్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కీలక నాయకులు సైతం జీవన్‌రెడ్డి ఇంటికి రానున్నారు. రాష్ట్ర రాజకీయాలపై చర్చించిన అనంతరం ఆయనను పార్టీలోకి లాంఛనంగా కేటీఆర్ ఆహ్వానించనునున్నారు. 1984లో కాంగ్రెస్ పార్టీలో చేరిన జీవన్‌రెడ్డి నలభై మూడేండ్లుగా ఉత్తర తెలంగాణలోనే కీలకమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జీవన్‌రెడ్డి మూడుసార్లు రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2014లో తెలంగాణ అవతరించిన తర్వాత ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏకైక ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. 2018లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలైన జీవన్‌రెడ్డి 2019లో పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా గెలిచి శాసన మండలిలో ఏకైక కాంగ్రెస్ సభ్యుడిగా కొనసాగారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ సంజయ్‌కుమార్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో చేర్చుకోవడంతో జీవన్‌రెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. జీవన్‌రెడ్డి వర్గానికి ప్రాధాన్యత తగ్గిపోవడం, నామినేటెడ్ పదవుల కోసం ప్రతిపాదించిన వారికి పదవులను ఇవ్వకుండా ఎమ్మెల్యే సూచించిన వ్యక్తులకు ఇవ్వడం, ప్రధాన

అనుచరుల్లో ఒకరు దారుణహత్యకు గురికావడంతో జీవన్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల, రాయికల్ పట్టణాల్లో జీవన్‌రెడ్డి వర్గానికి చెందిన వారిని కాంగ్రెస్ పక్కన పెట్టడంతో తీవ్ర ఆవేదనకు లోనైన జీవన్‌రెడ్డి గత నెల 25న కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు.

# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

జగిత్యాల: ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలలోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని కేటీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్దాలకుపైగా పరస్పర గౌరవం, స్నేహం ఎప్పడి నుంచో ఉంది. రెండు సందర్భాల్లో నా కండ్ల ముందు జరిగినయ్ గుర్తొస్తున్నాయన్నారు. 2014 జూన్ 2న కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాల్లో వారి మొట్టమొదటి అధికారిక ప్రకటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోనే మొదలైంది. ఆ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక ఆడిటోరియంలో మీటింగ్ జరిగింది. జీవన్ రెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ నాయకుడు, ప్రతిపక్షానికి సంబంధించిన శాసనసభ్యులు.. కానీ కేసీఆర్ స్వయంగా ముందు జీవన్ రెడ్డికి మైక్ ఇవ్వండి అని చెప్పివారి మైక్ అందిస్తే వారు నేరుగా అభినందనలు చెప్పి జగిత్యాల ప్రజల తరపున నేను మిమ్మల్ని ఒకటి అడగ దలచుకున్నా.. బోర్నపల్లి గ్రామానికి సంబంధించి ఒక బ్రిడ్జి కావాలని ఒక్క మాట చిన్నగా అడిగారు. అప్పుడే మేం కొత్తగా మంత్రులైనం. కేసీఆర్ ఎట్లా స్పందిస్తరు చూస్తా ఉన్నం. సాధారణంగా చూస్తాం.. పరిశీలిస్తాం. అని చెప్పొచ్చు. జీవన్ రెడ్డి మీదున్న గౌరవం, ప్రేమ ఎట్లాంటిదంటే.. కేసీఆర్ రూ.70 కోట్ల బ్రిడ్జిని అక్కడికక్కడే మంజూరు చేసి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి మంజూరు చేసిన బ్రిడ్జిని ఇచ్చారన్నారు.. 2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడు.. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల చాలా గట్టిగా మాట్లాడే నాయకుడు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ చాలా ముఖ్యమైనదని.. దాన్ని ఖచ్చితంగా తెరిపించాల్సిందేనని విద్యాసాగర్ రావు, జీవన్ రెడ్డి ఇద్దరూ కొట్లాడేవారు. షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపించాల్సిందే.. మేం కూడా మాటిస్తున్నాం. కానీ పక్కనే ఉన్న మహారాష్ట్రలో సహకార వ్యవస్థలో అక్కడి షుగర్ మిల్లులు చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నయ్. టెస్కాబ్ చైర్మన్, మాజీ అధ్యక్షుడు రవిందర్ రావు కూడా ఇక్కడే ఉన్నరు. అట్లా కో ఆపరేటివ్ వ్యవస్థను బాగు చేస్తే బాగుంటది జీవన్ రెడ్డి గారు ఒకవేళ మీకు కావాలనుకుంటే ప్రభుత్వం నుంచి రూ.250 నుంచి 300 కోట్లు పెట్టేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నామని.. అవసరమైత మీరే దానికి చైర్మన్‌గా ఉండండి.. అని చెప్పి నిండు శాసనసభలో కేసీఆర్ ఆనాడు జీవన్ రెడ్డిగారికి ఎలాంటి భేషజానికి పోకుండా ఓపెన్‌గా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. అంతకుముందు జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది.

# జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

హైదరాబాద్‌మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని ప్రస్తావించారు. ఆయనకు ఉన్నతమైన గౌరవం ఇచ్చిందన్నారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. వాటిని మరచి ఇవాళ జీవన్ రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు. ఆయనకు ఇష్టం లేకపోతే చేసేదేమీ లేదని, కానీ విమర్శలకు కూడా ఓ హద్దు ఉండాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై వస్తున్న ఆరోపణలపై మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే పట్టుకొని గాంధీ భవన్‌లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే కుదరదని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో అప్పటి మంత్రులు చాలా దోచుకున్నారని ఆరోపించారు. జేబులు నింపుకొని ఈరోజు తమ మంత్రులపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహించారు. ఆనాటి దోపిడీ గురించి కేసీఆర్ కూతురు కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ హయాంలో నాసిరకం ప్రాజెక్టులు కట్టి డబ్బులు దోచుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.?

# కెసిఆర్‌తో కలసి రాష్ట్రం కోసం పనిచేస్తా

జజగిత్యాల:తాను భారత రాష్ట్ర సమితిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. జగిత్యాలలో జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ భేటీ అయ్యారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. తన శేష జీవితంలో కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చిందని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తే.. రాష్ట్ర భవిష్యత్‌కు పాటుపడవచ్చని అన్నారు. 27 నెలలుగా చాలా క్షోభ అనుభవించినట్లు వెల్లడించారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేసినప్పుడు.. భావోద్వేగానికి గురయ్యాను. బీఆర్ఎస్ కంటే మెరుగైన పాలన అందిస్తారని కాంగ్రెస్‌కు ఓటేశారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో రాష్ట్రం తిరోగమన దిశలో నడిచింది. 2014లోనే కేసీఆర్ నాయకత్వంలో పనిచేసే అవకాశం వచ్చింది. కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చినా.. కాంగ్రెస్‌లోనే కొనసాగా. రాష్ట్ర అవసరాల కోసం ఇప్పుడు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తా అని జీవన్‌రెడ్డి తెలిపారు. కేసీఆర్ సూచన మేరకు కేటీఆర్ తన ఇంటికి పార్టీలోకి ఆహ్వానించేందుకు వచ్చారని అన్నారు. ప్రజాభిప్రాయం మేరకే బీఆర్ఎస్ లో చేరుతానని వెల్లడించారు జీవన్ రెడ్డి. తనను పార్టీలోకి ఆహ్వానించినందుకు కేసీఆర్, కేటీఆర్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు.

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం భావోద్వేగానికి గురి చేసిందని.. ఇవాళ బీఆర్ఎస్ తో కలవడం సంతోషంగా ఉందని అన్నారు జీవన్ రెడ్డి. గత 20 మాసాలుగా అవమానాలు తట్టుకుని ఓపిక పట్టానని అన్నారు. ఎందరి ప్రభుత్వాలో చూశాను.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం తిరోగమన దిశలో ఉందని అన్నారు జీవన్ రెడ్డి. ప్రజాభిప్రాయం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని..కేసీఆర్ నాయకత్వంలో పని చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని అన్నారు జీవన్ రెడ్డి. కేసీఆర్, జీవన్ రెడ్డి మధ్య నాలుగు దశాబ్దాలకుపైగా స్నేహం ఉంది. గతంలోనూ ఆయన్ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించాం. కాంగ్రెస్‌తో అనుబంధం వల్ల జీవన్‌రెడ్డి గతంలో పార్టీ మారలేదు. ఇప్పుడు మరోసారి జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించాం. రెండ్రోజుల్లో కేసీఆర్‌ను జీవన్‌రెడ్డి కలుస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు విసుగు చెందారు. రైతులకు రూ.27 వేల కోట్ల రైతు భరోసా నిధులు ఎగ్గొట్టారు. హామీలు అమలు చేయకుండా అనవసర మాటలు మాట్లాడుతున్నారు. ఇదిలావుంటే సీఎం రేవంత్ రెడ్డి భాషపై జనాల్లో చర్చ జరుగుతోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు.

# మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్



న్యూఢిల్లీ: పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఇసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. గురువారం సాయంత్రం 5 గంటలకు ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. మొత్తం 296 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కేరళ, పుదుచ్చేరిలలో సాయంత్రం 6గంటలకు పోలింగ్ ముగియగా.. అస్సాంలో ఐదు గంటలకే పూర్తయ్యింది. మూడు ప్రాంతాల్లోనూ ఈసారి భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేరళలోని 140 నియోజకవర్గాల్లో 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ బూత్‌లకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 5గంటల వరకు 75శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి కోయ్‌కోడ్‌లో అత్యధికంగా 77శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో రాష్ట్రంలో 74.06శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి స్వల్పంగా పెరిగింది. అస్సాంలో 126 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో 2.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. సాయంత్రం 5గంటల వరకు 84శాతానికిపైగా పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో 82శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి మరింత పెరిగింది. దల్‌గావ్‌లో అత్యధికంగా 94.57శాతం పోలింగ్ నమోదైంది. పుదుచ్చేరిలోనూ భారీ సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక్కడ మొత్తం 30 అసెంబ్లీ స్థానాలుండగా.. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగిసింది. ఐదు గంటల వరకే 86శాతం పోలింగ్ నమోదు కాగా.. ఇది మరింత పెరగనుంది. పోలింగ్ సమయం ముగిసినప్పటికీ.. అప్పటికే పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్‌లలో ఉన్నవారికి టోకెన్లు ఇచ్చి పోలింగ్‌కు అనుమతించినట్లు సమాచారం. ఈ ఏడాది మార్చి రెండో వారంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని అసెంబ్లీలకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించింది. అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపింది.

తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒక దశలో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది.

# వైఎస్ మరణం వేళ ..సిఎం పదవి కోసం ఎత్తులు



అమరావతి: దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన సమయంలో జగన్ ఎక్కడ ఉన్నారో చెప్పాలని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. అమరావతిలోని

సచివాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓ వైపు వైఎస్ ఆచూకీ తెలియక అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం పాకులాడుతారా? అని ప్రశ్నించారు. ఏం జరిగిందో నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాల సేకరణ చేస్తారా? అని విమర్శించారు.

అప్పుడు రిలయన్స్ ఏజెన్సీలపై దాడి చేయించారు. మళ్లీ అదే రిలయన్స్‌ను మంచి చేసుకుని రాజ్యసభ స్థానాలిచ్చారు. చాలామంది సీనియర్ నాయకులు అనేక రకాలుగా మాట్లాడారు. వైఎస్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని సాక్షాత్తూ బొత్సనే మాట్లాడారు. సభ్య సమాజంలో ఎవరూ ఇలాంటి పనులు చేయరని అనుకున్నాం. ఒక సైకోకు పదవీ వ్యామోహం వస్తే.. ఆ పదవి కోసం ఏమైనా చేస్తారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మలచుకుని ఎలా ప్రవర్తించారో చూశాం. తండ్రి మరణం నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు ఎలా సేకరించారో చూశాం అని అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. 2019 ఎన్నికల్లో ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని మంత్రి మండిపడ్డారు. రాష్ట్రంపై జగన్‌కు ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు. ఎన్డీఏపై అచంచల విశ్వాసంతో ప్రజలు అధికారం ఇచ్చారని తెలిపారు. 22 నెలల్లోనే కేంద్రం సాయంతో రాష్ట్రాన్ని గాడిలో పెట్టామని చెప్పారు. 2004లో రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యారని... నాడు వారి ఆర్థిక పరిస్థితి ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. వైఎస్సార్‌ను జగన్ మానసిక క్షోభకు గురిచేసినట్లు చెప్పారు. వైఎస్ చనిపోయినప్పుడు జగన్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. 'వైఎస్సార్ ఆచూకీపై అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం జగన్ పాకులాడతారా? ఏం జరిగిందో నిర్ధారణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు సేకరిస్తారా? ఇతర రాష్ట్రాల్లో జగన్ ఉండాల్సిన అవసరం ఏంటి?' అంటూ మంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు.ంంంబాబాయిని కిరాతకంగా చంపింది జగన్ కాదా అని మంత్రి నిలదీశారు. తల్లి, చెల్లిని రోడ్డున పడేసిన విషయం గుర్తులేదా అని ప్రశ్నించారు. పదవి గురించి తప్ప.. జగన్‌కు మరో ఆలోచన లేదని విమర్శించారు. వైఎస్ మృతిలోనూ జగన్ పాత్ర ఉందన్న అనుమానాలున్నాయని తెలిపారు. సైకోకు పదవి ఇస్తే ఎలా ఉంటుందో జగన్ పాలన చూస్తే తెలుస్తుందన్నారు. వైఎస్సార్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని బొత్స సత్యనారాయణనే మాట్లాడారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నాం



బాపట్ల:ప్రజలకు సుపరిపాలన అందిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చామని..దానిని నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. 21 నెలల్లోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. ఎన్నికల్లో చెప్పనివి కూడా అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని సీఎం విమర్శించారు.గురువారం భట్టిప్రోలు మండలం సూరేపల్లిలో పర్యటించిన సీఎం.. 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. విభజన కంటే వైసీపీ పాలనలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందన్నారు. వైసీపీ హయాంలో మహిళలకు రక్షణ లేదన్నారు. జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయని.. దారిలో పెడుతున్నామని వెల్లడించారు. వైసీపీ హయాంలో ప్రజల భూములపై కన్నేశారని.. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో భూ వివాదాలకు తెరలేపారని మండిపడ్డారు. 'పట్టా పుస్తకంపై జగన్ ఫొటో వేసుకున్నారు.. ఆస్తి మీది.. ఫొటో ఆయనది' అని విమర్శించారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. గత పాలకులు చేసిన పనులు చూసి తనకే మతిపోయిందని సీఎం అన్నారు. నూటికి 90శాతం రెవెన్యూ సమస్యలపైనే అర్జీలు వచ్చేవన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతినెలా 9న ఒక ప్రాంతంలో రైతులకు పాస్ పుస్తకాలు అందిస్తామని.. జులై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామని వెల్లడించారు. 2027 మార్చి నాటికి కోటి 12లక్షల పాస్ పుస్తకాలు అందిస్తామని వెల్లడించారు. ఎవరూ ట్యాంపర్ చేయలేని విధంగా రికార్డులు మారుస్తున్నామని చెప్పారు. రైతులకు ఇస్తున్న పాస్ పుస్తకాలను ఎవరూ తారుమారు చేయలేరన్నారు. కరెన్సీకి వాడే టెక్నాలజీని పట్టాదారు పాస్ పుస్తకాలకు వాడామని తెలిపారు. అధికారంలోకి రాగానే ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశామని సీఎం తెలిపారు. 22ఏ నుంచి మీ భూములు తొలగిస్తామని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. భూ రిజిస్ట్రేషన్ల పద్ధతిలో కూడా మార్పులు తీసుకొస్తామన్నారు.

# వైఎస్ గురించి ఎందుకు మాట్లాడుతారు



విశాఖపట్నం: వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు దిగజారి మాట్లాడుతున్నా రని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు ఖండించడానికి తాను మీడియా ముందుకు రాలేదన్నారు. ఆయన వ్యాఖ్యలు అహంకార పూరితంగా ఉన్నాయని బొత్స అభివర్ణించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి తనకు మధ్య ఎంతో అనుబంధం ఉందని ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ గుర్తు చేసుకున్నారు. గురువారం రాజధాని అమరావతిలో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో బొత్స సత్యనారాయణ విశాఖపట్నంలో స్పందించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర రెడ్డిని గుర్తు చేసుకుని బొత్స తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. టీడీపీపై గతంలో మీరు ఏమన్నారో మర్చిపోయారా అంటూ అచ్చెన్నాయుడును ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోయిన తర్వాత.. తాను, తన భార్య పావురాల గుట్టకు వెళ్లామని పేర్కొన్నారు. కావాలంటే రాజధాని అమరావతిపై మాట్లాడండి.. అంతేకానీ ఏమిటి ఈ మాటలు? అంటూ అచ్చెన్నాయుడిని బొత్స నిలదీశారు. చనిపోయిన వ్యక్తి గురించి ఎందుకు మాట్లాడతారు? అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాజకీయాలు కోసం ఇంత దిగజారుడా.. ఇదేమి రాజకీయం అంటూ సీఎం చంద్రబాబును బొత్స ప్రశ్నించారు. తానెప్పుడూ పదవుల కోసం పాకులాడలేదని బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. మంత్రి అచ్చెన్నాయుడు విమర్శలు బాధాకరమన్నారు. వైఎస్ మరణంపై అచ్చెన్నాయుడు దిగజారి విమర్శలు చేశారని చెప్పారు. ఈ సందర్భంగా బొత్స భావోద్వేగానికి గురయ్యారు. వైఎస్‌తో తమ కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని తెలిపారు. తన మంత్రి పదవితో అచ్చెన్న ప్రజలకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. రాజకీయాల్లో గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలన్నారు. జగన్‌పై రాజకీయ విమర్శలు ఎన్నైనా చేయండని.. వైఎస్ఆర్ మరణం ప్రస్తావన తీసుకురావడం అప్రస్తుతమని తెలిపారు. కావాలంటే పాత వీడియో క్లిప్పింగులు చూసుకోవచ్చన్నారు.

# "అంగవైకల్యం అడ్డు కాదు -- ప్రోత్సాహం ఉంటే ప్రతిభ రాష్ట్ర స్థాయికి"

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



నంద్యాల జిల్లా అయ్యలూరులోని ాం= ఇంజినీరింగ్ కాలేజ్ కు చెందిన బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థి పీ. భరత్ కుమార్ డ్రాగన్ బోట్ మరియు కయాకింగ్ క్రీడలో ప్రతిభ చూపుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభా కనబరిచినపి.భరత్ కుమార్ కు ఏప్రిల్ 11, 12 లో జరుగు తేదీలలో విజయవాడ నగరంలో జరిగే డ్రాగన్ బోట్ మరియు కయాకింగ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. శారీరక అంగవైకల్యం ఉన్నప్పటికీ క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని కళాశాల యాజమాన్యం పేర్కొంది.ఈ సందర్భంగా కళాశాల వీ.ఙ. శ్రీ ఎం.డి. దినేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీ వై. హరిప్రసాద్ రెడ్డి, ఎడూ శ్రీ నరసింహరావు, పీ.డి. విల్సన్ కుమార్ గారు భరత్ కుమార్ ను అభినందిస్తూ, "అంగవైకల్యం అడ్డు కాదు -- సరైన ప్రోత్సాహం ఉంటే ప్రతిభ ఎక్కడికైనా చేరుతుంది" అని పేర్కొన్నారు.భరత్ కుమార్ రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# రుద్రవరంలో పెద్దమ్మ ( దేవర) జాతరకు శ్రీకారం.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**

మండల కేంద్రం రుద్రవరంలో ఈనెల 20, 21 తేదీలలో నిర్వహించే పెద్దమ్మ (దేవర) జాతరకు గ్రామ పెద్దలు బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని పెద్దమ్మ గుడి దగ్గర సాంప్రదాయం ప్రకారము ముడుపు కట్టి పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని నలుదిక్కుల హద్దులు ఏర్పాటు చేసి హద్దుల దగ్గర అంబలి పోసి పూజలు నిర్వహించారు. అలాగే గ్రామంలో అన్ని వీధుల్లో దున్నపోతును ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఈనెల 20,21 తేదీలలో నిర్వహించే పెద్దమ్మ దేవరకు శ్రీకారం చుట్టామని గ్రామంలో ఇప్పటినుంచి మే 3వ తేదీ వరకు గ్రామంలో ఎలాంటి మాంసాహారాలు భుజించడం, వివాహాది శు భకార్యములు చేయకూడదన్నారు. గ్రామంలోని ప్రజలు పెద్దమ్మ (దేవర )జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు



# ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై వైసీపీ శ్రేణుల దాడిని తీవ్రంగా ఖండించిన డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



హైదరాబాద్‌లోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జరిపిన దాడిని డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియాపై ఇటువంటి భౌతిక దాడులకు దిగడం హేయమైన చర్య అని, ఇది గూండాగిరీకి పరాకాష్ట అని మండిపడ్డారు. వాస్తవాలను ధైర్యంగా ప్రజల ముందుకు తీసుకెళ్తున్న పత్రికా సంస్థల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం అప్రజాస్వామికమని ఆయన ధ్వజమెత్తారు.వైసీపీ నాయకులు తమ తప్పులను ఎత్తిచూపుతున్నారనే కక్షతో మీడియాపై దాడులకు తెగబడటం వారి అణచివేత ధోరణికి నిదర్శనమని ఆయన విమర్శించారు. అధికారం కోల్పోయినా వారిలో అహంకారం తగ్గలేదని, ఇటువంటి ఘటనలు రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛకు గొడ్డలిపెట్టు వంటివని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ దాడిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి లోకేష్ ఇతర మంత్రులు తీవ్రంగా ఖండించారని, మీడియా స్వేచ్ఛను హరించే ఏ శక్తినైనా కూటమి ప్రభుత్వం సహించబోదని ఆయన స్పష్టం చేశారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, మీడియా కార్యాలయాలపై దాడులకు ప్రేరేపించిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. మీడియా ప్రతినిధులకు సంస్థలకు పూర్తి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, బాధితులైన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సిబ్బందికి తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

# చెన్నంపల్లి ప్రాథమిక పాఠశాల సమస్యను లోకేస్ దృష్టికి తీసుకెళ్లిన టీడీపీ నేత జీవీ సుబ్బారెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మున్సిపాలిటీకి చెందిన టిడిపి నేత జీవీ సుబ్బారెడ్డి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిశారు. చాలాకాలంగా పరిష్కృతం కానీ చెన్నంపల్లి ప్రాథమిక పాఠశాల సమస్యను ఈ సందర్భంగా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో చెన్నంపల్లి ప్రాథమిక పాఠశాల పోయిందని, దానికి పరిహారంగా 24 లక్షల డబ్బులు వచ్చిందన్నారు. కొత్తగా స్కూల్ నిర్మాణం కోసం 50 సెంట్లు స్థల సేకరణ కూడా జరిగిందని, అయితే తర్వాత స్కూల్ నిర్మాణానికి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని జీవీ సుబ్బారెడ్డి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. కొత్త పాఠశాల నిర్మాణం కోసం కోటి రూపాయల నిధులు అవసరమని, అందుకోసం అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలంటూ ఆయన కోరారు. సానుకూలంగా స్పందించిన లోకేష్ వెంటనే స్కూల్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు జీవీ సుబ్బారెడ్డి తెలిపారు. పిల్లలు పడుతున్న ఇబ్బందులను, స్కూల్ స్థితిగతులను తన దృష్టికి తెచ్చిన జీవీ సుబ్బారెడ్డిని లోకేష్ ఈ సందర్భంగా అభినందించారు. బద్వేల్లో రాజకీయ పరిస్థితులు తనకు తెలుసని త్వరలోనే సముచిత నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా లోకేష్ అన్నారని జీవీ సుబ్బారెడ్డి తెలిపారు.

# బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి సుందరగారి పార్థివ దేహాన్ని పరామర్శించారు

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల ( ఎస్‌ప కాశినాయన)**



బద్వేల్ నియోజకవర్గము - శ్రీ అవధూత కాశినాయన మండలము - వరికుంట్ల గ్రామ వాస్తవ్యులు శ్రీ బుసిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి గారి భార్య శ్రీమతి వసుంధర గారు నిన్న స్వర్గస్తులైనారు.ఈ విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ్ా=జూ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు వారి నివాసానికి వెళ్లి, శ్రీ బుసిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి గారిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో్ా=జూ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగినది.

# పోరుమామిళ్ల మండల ప్రజలకు విజ్ఞప్తి

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**

రేపు అనగా శుక్రవారం 10/4/26 పోరుమామిళ్లలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు ూఎ వ్యాక్సిన్ (సర్వికల్ క్యాన్సర్ నివారణ కోసం) ఇవ్వబడును. కావున 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలు తప్పకగా ఈ వ్యాక్సిన్ వేయించుకోవలసిందిగా తల్లిదండ్రులకు పోరుమామిళ్ల వైద్యశాఖ అధికారులు తెలియజేశారు కావున అందరు తల్లిదండ్రులు గమనించి వ్యాక్సిన్ వేయించుకొని పిల్లల భవిష్యత్తు లో సర్వైకల్ సమస్యలు రాకుండా కాపాడగలరని వైద్యాధికారి సాధు వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో పోరుమాల ఆసుపత్రి చెందిన వైద్య అధికారులు నర్సులు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**రాయచోటి ,ఏప్రిల్ 09: (ఉదయం ప్రతినిధి)**

దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు షేక్ జాబీర్ ప్రధాన కార్యదర్శి గఫార్ ఖాన్ డిమాండ్ చేశారు ఫ్యాప్టో ఆధ్వర్యంలో రేపు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల రాయిచోటిలో జరిగిన ఉపాధ్యాయ సంఘాల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ 12వ పిఆర్సిని వెంటనే నియమించాలని 29 మధ్యంతర బృతి ప్రకటించాలని పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని సంపాదిత సెలవులనగదును వెంటనే చెల్లించాలనే 18 డిమాండ్స్ తో బాలికోన్నత పాఠశాల నందు గురువారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు నిరసన కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు అంకం శివారెడ్డి, రవిశంకర్, పల్లం రామచంద్ర, సివి రమణ, నాగముని రెడ్డి హరిబాబు, రామకృష్ణ, సిబాతుర్ రెహమాన్, రవీంద్రనాథ్ రెడ్డి, ఇలియాజ్‌లి తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ మార్కెట్ యార్డ్ లో పశువుల సంతను నిర్వహిస్తున్నామన్న మార్కెట్ యార్డ్ కార్యదర్శి..



**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**

ఇందుమూలముగా బద్వేలు ప్రకటిత ప్రాంతంలోనీ 7 మండలాలు అనగా బద్వేలు, అట్లూరు, గోపవరం, బి కోడూరు, పోరుమామిళ్ళ, కలసపాడు మరియు కాశినాయన మండలములోగల రైతు సోదరులకు, ప్రజలకు మరియు మేకలు, గొర్రెల అమ్మకముదారులకు తెలియజేయడమేమనగా మార్కెట్ యార్డు బద్వేలు నందు తేది 10.04.2026 నుండి పశువుల సంత జరుపబడునని తెలియజేయడమైనది.......... ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కార్యదర్శి అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మాచవరంలో మంచినీటి చలివేంద్రం ప్రారంభం

**మాచవరం, ఉదయం న్యూస్, ఏప్రిల్ 09 :**




మండల కేంద్రమైన మాచవరం కిరాణా మర్చంట్ బజార్లో గురువారం వివిధ గ్రామాల నుండి వచ్చే బాటసారులకు , స్థానికులకు మినరల్ వాటర్ కూలింగ్ చలివేంద్రాన్ని గురువారం నిర్వాహకులు సూరే నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. గత 30 సంవత్సరాలకు పైగా ఈ చలివేంద్రాన్ని సూరే వెంకట సుబ్బారావు కుమారులు సూర్య వెంకటేశ్వర్లు, సూరే నాగేశ్వరరావు సప్తగిరి ట్రేడర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ చలివేంద్రం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరేటి వెంకటేశ్వర్లు, రామయ్య, తీరం దాసు, శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు సాధన విద్యానికేతన్ పాఠశాల నందు ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**మొదటి వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులు రాక.**
**విద్యార్థులచే పలు సాంస్కృతక కార్యక్రమాలు నిర్వహణ.**
**పాఠశాల కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన తుగ్గలిలో గల సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం రోజున పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు సాధన విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి వార్షికోత్సవ వేడుకలకు శంకరానందగిరి డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్కే నాయుడు,గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సర్జన్ గోల్డ్ మెడలిస్ట్ శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు విలువైన సందేశాలను తెలియజేస్తారని ఆయన తెలియజేశారు.వీరితో పాటుగా పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్, తుగ్గలి మండల విద్యాధికారులు మాలతి,రమా వెంకటేశ్వర్లు,తుగ్గలి ఎస్సై నరేష్,తుగ్గలి మెడికల్ ఆఫీసర్ కిరణ్,కల్లూరు పిడి హుకుం సింగ్ లు కూడా ముఖ్య అతిథ ులుగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు హాజరవుతారని ఆయన తెలియజేశారు.పాఠశాల ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కావున శుక్రవారం రోజున మధ్యాహ్నం నుండి నిర్వహించే ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాఠశాల కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ తెలియజేశారు

# అమరజీవి కామ్రేడ్ చంద్రా రాజేశ్వరరావు ను ఆదర్శంగా తీసుకోవాలి

**సిపిఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి**

**దాచేపల్లి, ఉదయం న్యూస్, ఏప్రిల్ 09 :**




నేటితరం నాయకులు అమరజీవి కామ్రేడ్ చంద్రా నాగేశ్వరరావు ని ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి అన్నారు. గురువారం నారాయణపురం సిపిఐ మండల కార్యాలయంలో రాజేశ్వరరావు 32వ వర్ధంతి జరిగింది. రాజేశ్వరరావు చిత్రపటానికి బుర్రి కృష్ణారెడ్డి తెలనాకుల సత్యనారాయణ పూలమాల వేసిన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ, రాజేశ్వరరావు జమీందారు కుటుంబాలలో జన్మించారని బెనారస్లో డాక్టర్ చదువుతూ భారత స్వతంత్ర పోరాటంలో పాల్గొనడానికి ఇండియా వచ్చారు. రాజేశ్వరరావు కార్ల మార్క్స్ లెనిన్ ని ఆదర్శంగా తీసుకొని కమ్యూనిస్టు పార్టీలో చేరినారు తనకు వచ్చిన ఆస్తి మొత్తం పేద ప్రజలకు పంపిణీ చేశారు అన్నారు. అంటరానితనానికి వ్యతిరేకంగా ఆటలు పాటలు పెట్టి యువకులను చైతన్య పరిచినారు. రాజేశ్వరరావు ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీకి సిపిఐ జాతీయ కార్యదర్శిగా 24 సంవత్సరాలు పని చేశారు. రాజేశ్వరరావు అనేక దేశాలలో ప్రపంచ కమ్యూనిస్టు పార్టీ వేదికల మీద ప్రసంగించారు. దేశంలో రాజేశ్వరరావు నాయకత్వంలో ప్రజలకు సాగుభూమి నివేశి స్థలాలు లక్షలాది ఎకరాలు పంపిణీ చేశారని అన్నారు మతతత్వ శక్తులకు ఎదురొడ్డు పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కొమెర వెంకటరావు, ప్రత్తిపాటి వెంకట నాగరాజు, రేవూరి రామయ్య, తమ్మిశెట్టి శ్రీరాములు, వి. వెంకటేశ్వర్లు, ఎస్కే ముస్తఫా, యెద్ల భాస్కర్, కోళ్లూరు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# హీటెక్కిన బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రాజకీయాలు

**రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను కలిసిన డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రాజకీయాలు హీట్ ఎక్కాయి . గురువారం విజయవాడలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి కలిశారు.

నియోజకవర్గ అభివృద్ధితోపాటు తెలుగుదేశం పార్టీ రాజకీయాల గురించి మంత్రి సూర్యనారాయణ రెడ్డితో మాట్లాడినట్లు సమాచారం. గత కొన్ని నెలలుగా బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో రగులుతుంది. బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె కుమారుడు టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి చైర్మన్ సూర్య నారాయణ రెడ్డి మధ్య విభేదాలు తార స్థాయికి చేరాయి ఇప్పుడు వారు ఉప్పు నిప్పుల ఉన్నారు. ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. తెలుగుదేశం పార్టీ బద్వేల్ ఇంచార్జ్ విషయంపై పార్టీ అధిష్టానం త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. గత 25 సంవత్సరాలుగా బద్వేలు అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ గెలవలేదు ఒకప్పుడు బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉండేది. కానీ ఇప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉంది. నాయకత్వ లోపమే ఇందుకు కారణమని సమాచరం . కాగా ఈనెల ఒకటవ తేదీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా ఒంటిమిట్ట సీతారామ కళ్యాణానికి వచ్చిన సమయంలో బద్వేలు టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి పై తీవ్ర అసహనం అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ విషయం ఉమ్మడి కడప జిల్లా తెలుగుదేశం లో చర్చనీయాంశంగా మారింది అప్పటినుండి మరింతగా ఇంచార్జి మార్పు విషయంపై మరింత జోరుగా చర్చ జరుగుతుంది ఇటువంటి సమయంలో చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ గురువారం విజయవాడలో కలవడం బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం రాజకీయాల గురించి మాట్లాడం జరిగింది.

# ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్

**పత్తికొండ నూర్: (ఉదయం న్యూస్)**



మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి గారి కుమారుడు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్

ఈ పేరు పత్తికొండ నియోజకవర్గం ప్రజలకు ఓ నమ్మకం. వారి జీవితాలకు ఓ భరోసా. మాటిచ్చాడంటే చెప్పిన దాని కంటే ఎక్కువే సహాయం చేస్తారనే అపార నమ్మకం. దానధర్మాల్లోనే కాదు.. నియోజకవర్గం ప్రజల సంక్షేమం, వారి అభివృద్ధి కోసం ఆహర్నిశలు పరితపించడం ఆయన నైజం. ఏదైనా చెప్పాడంటే ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చేస్తాడనే విశ్వాసం కలిగించిన పీపుల్స్ లీడర్.

**ఎన్నాళ్లో వేచిన ఉదయం**

మూడు దశాబ్దాల స్వప్నం సాకారం కాబోతుండటం పట్ల అన్నివర్గాలు హర్షం వ్యక్తం పత్తికొండ పట్టణ ప్రజల దశాబ్దాల కల సాకారం కాబోతోంది. 2024 ఎన్నికల సమయంలో కేఈ శ్యాంబాబు టమాటా ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు చేపట్టారు. 2025లో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ప్రస్తుతం రూ.15 కోట్ల వ్యయంతో నిర్మాణం జరుగుతుండగా, అందులో రూ.కి కోట్లతో సివిల్ పనులు పూర్తయ్యాయి. మిగిలిన రూ. 3కోట్లతో యంత్రాల కొనుగోలు కోసం టెండర్లు పిలిచారు. ప్రస్తుతం. నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయి. మరో రెండు నెలల్లో యంత్రాల అమరిక పూర్తంబ ఉత్పత్తి ప్రారంభం కానుంది.

**పత్తికొండ బైపాస్ రోడ్డుకు రూ.1.20 కోట్లు వ్యయంతో మరమ్మత్తు**

పత్తికొండ బైపాస్ రోడ్ గత కొంతకాలంగా పూర్తిగా గుంతలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించిన పత్తికొండ శాసనసభ సభ్యులు కే.ఈ. శ్యామ్ కుమార్ గారు స్పందించి, దాదాపు 3.8 కిలోమీటర్ల రోడ్డుకు రూ.1.20 కోట్లు వ్యయంతో మరమ్మత్తు పనులను ప్రారంభింపజేశారు. ఈ రోజు ఆయనే స్వయంగా పనులను పరిశీలించి, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కఠినంగా ఆదేశించారు.

పత్తికొండ ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో ఐదు కోట్ల 75 లక్షల రూపాయలతో నిర్మించే ఆసుపత్రి అదనపు గదులు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే.

**పత్తికొండ పట్టణం, మండలం లోని కొన్ని గ్రామాల్లో ఇటీవల రూ.3.28 కోట్లతో సీసీ రహదా రులు ఏర్పాటు**

పత్తికొండ పట్టణంతో పాటు పలు గ్రామాల్లో అధికారులు సీసీ రహదారుల నిర్మాణం చేపట్టారు. ఎన్నో ఏళ్లుగా రాళ్లు, ముళ్లు, మురుగు దారుల్లో రాక పోకలు సాగించిన పల్లె జనానికి ప్రస్తుతం చేపడుతున్న పనులతో వారికి పండుగనే చెప్పాలి. ఒక్క పత్తికొండ పట్టణం, మండలం లోని కొన్ని గ్రామాల్లో ఇటీవల రూ.3.28 కోట్లతో సీసీ రహదా రులు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. దీంతో ఆయా కాలనీ వాసు లతో పాటు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పత్తికొండ నియోజకవర్గం నందు ఐదు మండలాల పరిధిలో 8 స్లూయిస్ గేట్లను ఏర్పాటు

పత్తికొండ నియోజకవర్గం నందు దాదాపు 80 కిలోమీటర్ల దాకా హంద్రీనీవా నీరు ప్రవహిస్తుందని, పత్తికొండ నియోజకవర్గం నందు ఐదు మండలాల పరిధిలో 8 స్లూయిస్ గేట్లను ఏర్పాటు చేయడం ద్వారా పత్తికొండ నియోజకవర్గం నందు దాదాపు 18 వేల ఎకరాలకు ఆయకట్టు ద్వారా నీరు అందుతుందని ,పంటలు బాగా పండించుకోవచ్చని ఆయన అసెంబ్లీ సమావేశాలలో తెలియజేశారు.

**పాలకులెందరూ మారినా .. పరిష్కారమేదీ?**

పత్తికొండ నియోజకవర్గంలోఎంత మంది పాలకులు మారినా టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం ను పరిష్కరించిన పాపాన పోలేదు.

కానీ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ద్వారా పట్టణ ప్రజల నిరీక్షణ ఫలించనుంది. ప్రజల చిరకాల స్వప్నం సాకారం కాబోతోంది. రైతులు ప్రజలు చర్చించుకుంటున్నారు.

# 26న కడపలో బ్రాహ్మణ సమ్మేళనం....

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



. బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కె. పి. వి. సుబ్బారావు..... కడపలో ఈ నెల 26 వ తేదీన ఐ. యం. ఏ. హాలులో బ్రాహ్మణ చైతన్య వేదిక, కడప నగరం అర్చక, పౌరోహిత సంఘము ఆధ్వర్యములో జరుగుతున్న బ్రాహ్మణ సమ్మేళనంలో నంద్యాల జిల్లా బ్రాహ్మణ బంధువులు అందరూ పాల్గొని విజయ వంతం చేయాలని బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కె. పి. వి. సుబ్బారావు తెలిపారు. ఆయన గురువారం పత్రికా విలేకరుల సమావేశములో

మాట్లాడుతూ, ఈ నెల కడపలో జరుగుతున్న బ్రాహ్మణ సమ్మేళనం నకు సభా అధ్యక్షులు గా బ్రాహ్మణ చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు శ్రీ సిరిపురపు శ్రీధర్ శర్మ, ముఖ్య అతిథులుగా బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ .కె.బుచ్చి రాం ప్రసాద్, విశిష్ట అతిథులుగా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ ఆర్శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే లు శ్రీమతి. ఆర్ మాధవ రెడ్డి, శ్రీ పి. కృష్ణచైతన్య రెడ్డి,శ్రీ సి.ఆదినారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ లు బి. రామగోపాల్ రెడ్డి, టిడిపి జిల్లాఅధ్యక్షులు శ్రీ . సి. భూపేష్ రెడ్డి, మాజీ రాజ్య సభఅధ్యక్షులు శ్రీ ఎన్. తులసి రెడ్డి, మాజీ టీడీపీ సభ్యులు శ్రీ డొక్కా నాగబాబు, జనసేన నాయకులు శ్రీ జి. వి. రమణ, కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీఆనంద్,శ్రీ. సి. దుర్గాప్రసాద్ లు పాల్గొంటున్నారని తెలిపారు. సమావేశములో బ్రాహ్మణజాతి ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చ, ప్రజా ప్రతిధుల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని పోవడం ముఖ్య ఉద్దేశ్యంఅన్నారు. నంద్యాల బ్రాహ్మణ బంధువులు అధిక సంఖ్యలోహాజరై బ్రాహ్మణ సమ్మేళనం ను విజయ వంతం చేయాలని

బ్రాహ్మణ చైతన్య వేదికనంద్యాల జిల్లా అధ్యక్షులు కె. పి. వి. సుబ్బారావుపిలుపు నిచ్చారు.

# సిద్దిపేటలో సంచలనం సృష్టించిన డాక్టర్ ఇంట్లో

**దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్దిపేట జిల్లా లో 9 మంది నిందితుల అరెస్ట్ 20 లక్షల విలువైన ఆస్తి రికవరీ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిద్దిపేట రూరల్ మరియు సిసిఎస్ బృందాలు.

సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బురుగుపల్లి 'చెర్విత మెడోస్'లో గత ఏప్రిల్ 4వ తేదీన ఒక డాక్టర్ ఇంట్లో జరిగిన సంచలనాత్మక దోపిడీ కేసును సిద్దిపేట పోలీసులు కేవలం 72 గంటల్లో ఛేదించారు. ఈ కేసులో నిందితులైన 9 మందిని అరెస్ట్ చేసి, వారి నుండి సుమారు 20 లక్షల రూపాయల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ వెల్లడించారు.ఘటన వివరాలు:ఏప్రిల్ 4న సిద్దిపేటలోని బురుగుపల్లిలో గల డాక్టర్ నివాసంలోకి గుర్తుతెలియని దుండగులు చొరబడ్డారు. ఇంట్లోని వారిని కత్తులతో బెదిరించి, తాళ్లతో కట్టివేసి, నగదు మరియు బంగారు ఆభరణాలతో పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు సిద్దిపేట రూరల్ పోలీసులు కేసు (జతీ. చీశీ. 62/2026, ఖ/o 331(4), 310(2), 317 (2) తీ/ష 49 దీమా) నమోదు చేశారు. కేసు తీవ్రతను దృష్ట్యా నిందితులను పట్టుకోవడానికి 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సీఐ ఎం. శ్రీను బాధితుల ఇంటి వద్దే ఫిర్యాదు స్వీకరించి, అక్కడే ఎఫ్ఐఆర్ కాపీని అందజేశారు. నిరంతరంగా 72 గంటల పాటు శ్రమించి ఈ కేసును ఛేదించారు.

ఈ దోపిడీకి మాస్టర్ మైండ్ బెల్లంపల్లికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి నరేంద్రుల శ్రీకాంత్ క్రాంతి ఏ1ఇతడు రామగుండం ×ూజ లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ, విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలని ఈ ప్లాన్ వేశాడు. శ్రీకాంత్ తన స్నేహితులైన రాజేష్, శ్యామ్ మరియు చంద్రశేఖర్‌లతో కలిసి దోపిడీకి ప్లాన్ చేశాడు. ములుగు, భద్రాచలం ప్రాంతాల్లో నేర చరిత్ర కలిగిన గణేష్, ప్రేమ్ చంద్, పవన్ లను ఈ గ్యాంగ్‌లో చేర్చుకున్నాడు.

ఏప్రిల్ 4న నిందితులు రెక్కీ నిర్వహించి, డాక్టర్ ఇంటి ప్రహరీ గోడ దూకి లోపలికి ప్రవేశించారు. ఇద్దరు మహిళలు, ఇద్దరు పిల్లలను కత్తులతో బెదిరించి 8.6 తులాల బంగారం,1లక్ష నగదు, ఫోన్లను దోచుకున్నారు. అనంతరం బాధితులను చార్జింగ్ కేబుల్స్ మరియు టవల్స్‌తో కట్టివేసి పారిపోయారు.

# విద్యార్థుల సంక్షేమలు మరచిన బిజెపి మరియు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం.... ఎన్ఎస్ యుఐ

**ఎన్ ఎస్ యు ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



. ఎమ్మిగనూరు పట్టణంలో విద్యార్థులు మరియు సమాజ సమస్యలపై ఎల్లప్పుడూ భారత జాతీయ విద్యార్థి విభాగం ఎన్ ఎస్ యు ఐ పోరాటం చేస్తుందని, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ గురువారం స్థానిక ఒక ప్రైవేట్ కార్యాలయం నందు 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు విద్యార్థుల ఆధ్వర్యంలో. విద్యార్థులు సమస్యల వయాయంలో ఉన్నారని యువతకు ఉద్యోగంలు లేవని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, దేశంలో ఉన్న అన్నిటికీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్రీమతి ఇందిరా గాంధీ గారు భారత జాతీయ విద్యార్థి సంఘాన్ని స్థాపించరాని కొనియాడారు . అనంతరం ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఎన్ ఎస్ యు వై ఆవిష్కరించారు విద్యార్థి సంఘాన్ని జండా ఆవిష్కరణకు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు

# రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు....



**2027 మార్చికి 1.12 కోట్ల పాస్ పుస్తకాల పంపిణీ ఇక భూ రికార్డులు ఎవరూ తారుమారు చేయలేరులక్షల ఎకరాల ఇనాం భూముల్ని 22ఏ నుంచి తొలగింపు ఆటో మ్యుటేషన్ తర్వాత నేరుగా ఇంటికే పాస్ పుస్తకంరాజధాని నిర్మాణానికి రూ.2 లక్షల కోట్లని తప్పుడు ప్రచారంఅధికారంలో ఉంటే విధ్వంసం...లేకపోతే బెదిరింపులుమినీ గోవాగా సూర్యలంక బీచ్ అభివృద్ధిసూరేపల్లి 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

వేమూరు,:- రాష్ట్రంలో భూ సమస్యలను లేకుండా చేసేందుకు ప్రభుత్వం పని చేస్తోందని, 2027 మార్చి నాటికి 1.12 కోట్ల పట్టదారు పాసుపుస్తకాలను పంపిణీ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా అవినీతికి తావు లేకుండా పాసుపుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. ఆటో మ్యుటేషన్ తర్వాత నేరుగా ఇంటికి పాస్ పుస్తకాలను పంపాలని అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం సూరేపల్లి గ్రామంలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శించారు. వేదికపై రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. వారి సమక్షంలోనే పొలం వివరాలను అధికారులతో చదివి వినిపించారు అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పభుత్వంలో ప్రజల భూమిపై కన్నేసి కబ్జాలు చేశారు. ప్రశ్నించిన వారిని కట్టడి చేసేందుకు బ్లాక్ మెయిల్ చేశారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రతీ గ్రామంలో, ప్రతి ఇంటిలో భూ వివాదాలకు తెరలేపి భయానక వాతావరణం సృష్టించారు. పట్టాదారు పాస్ పుస్తకాలపైనా జగన్ తన ఫోటో వేసుకున్నాడు. సరిహద్దు రాళ్లపైనా బొమ్మలు చెక్కించుకున్నాడు. ఇందుకోసం వందల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారు. వారు అధికారం నుంచి దిగిపోయినా పాపాలు, అక్రమాలు ఇంకా వెంటాడుతున్నాయి. అంతలా రెవెన్యూ వ్యవస్థను నాశనం చేశారు. ప్రజల ఆస్తులకు భద్రత, ప్రజల జీవితాలకు భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో ప్రతీ నెల నేను స్వయంగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నాను. భూమి అనేది ఆస్తి మాత్రమే కాదు. భద్రత, జీవనాధారం. అర్జీల్లో రెవెన్యూ సమస్యలవే ఎక్కువగా ఉంటున్నాయి. అందుకే భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలని సంకల్పించాం. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం కోసం రీ సర్వే 2.0 చేపట్టాం. రాష్ట్రంలో మొత్తం 16,816 గ్రామాల్లో రీ సర్వే చేయాల్సి ఉండగా, ఇప్పటికే 6,976 గ్రామాల్లో పూర్తి చేశాం. 2027 మార్చి నాటికి రీ సర్వే పూర్తి చేసి ప్రతి ఒక్కరికి రాజముద్రతో కొత్త పాసుపుస్తకాలు ఇస్తాం.

# ఘనంగా 106వ జయంతి సందర్భంగా

**హోళగుంద ఉదయం న్యూస్**



మండలం పరిధిలోగజ్జహల్లి గురువారం గ్రామంలోఆయన సేవలను స్మరించుకుంటూ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎస్. కెంచప్ప గారు మాట్లాడారు. పేదల పట్ల అపారమైన సేవాభావంతో జీవితాన్ని అంకితం చేసి, ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు.

ఆయన స్థాపించిన రూరల్ డెవలప్మెంట్ ద్వారా విద్య, వైద్యం, మహిళా సాధికారత, వికలాంగుల సంక్షేమం వంటి అనేక రంగాల్లో చేసిన సేవలు అమూల్యమని కొనియాడారు.

ఫాదర్ విసెంట్ ఫెర్రర్ గారి ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని,

ఆయన చూపిన సేవా మార్గంలో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఇలాంటి మహానుభావుల జయంతులు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా,

వారి ఆలోచనలు ఆచరణలో పెట్టాలని ఎస్. కెంచప్ప పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సిబిటి ఆంజనేయ్యులు, ముకమ్మ, నాగప్ప, పతి, శివకుమార్, కెంచప్ప, అంజనప్ప, రంగప్ప, ఈరప్ప, శేషి, వీరేష్, నాగ, పకీరప్ప, శివలింగ, మౌల తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లార్తి దర్గలో ప్రత్యేక ఫాతెహాల్.

**హోళగుంద, ఉదయం న్యూస్:**



మండల పరిధిలో గురువారం సందర్భంగా రాష్ట్రానికి ప్రసిద్ధి గాంచిన శ్రీ శ్రీ హాజరత్ శేక్షవలి,షాషావలి తాత దర్గాలో భక్తులు ప్రత్యేక ఫాతెహాల్ నిర్వహించారు. అలాగే భక్తులు మన రాష్ట్రం నుంచి కాక కర్ణాటక, తెలంగాణ నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి తాతకు ప్రత్యేక ఫాతెహాల్ నిర్వహించి అనంతరం పార్థనలు చేసి తమ మొక్కు బడులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఈవో ఇమ్రాన్ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు

# ప్రభుత్వ కార్యక్రమాల్లో జెసి అంజనా సిన్హా

**కారంపూడి, ఉదయం న్యూస్, ఏప్రిల్ 09 :**



పల్నాడు జిల్లా కారంపూడి లో పలు కార్యక్రమాల్లో పల్నాడు జిల్లా జెసి (జాయింట్ కలెక్టర్) అంజనా సిన్హా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అర్హులైన దివ్యాంగులకు స్కూటీస్ కొరకు అప్లికేషన్ వెరిఫికేషన్ కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం మంచినీటి ట్యాంకు కొరకు ఎన్ఎస్పి ల్యాండ్ పరిశీలించారు. చింతపల్లిలో రీసర్వే కార్యక్రమం లో పాల్గొన్నారు. స్థానిక బ్రహ్మనాయుడు పరిషత్ హై స్కూల్ నందు ఏర్పాటుచేసిన ట్రైనింగ్ క్లాస్ ల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఎంపీడీవో మరియు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చానల్ అధినేత రాధాకృష్ణపై కేసు నమోదు చేయాలి

**మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ**

**పత్తికొండ నూర్: (ఉదయం న్యూస్)**



పత్తికొండ పోలీస్ స్టేషన్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చానల్ అధినేత రాధాకృష్ణపై కేసు నమోదు చేయాలని పత్తికొండ నియోజకవర్గ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ కోఆర్డినేటర్ కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చానల్‌లో మహిళలపై ప్రసారమైన వ్యాఖ్యలు తీవ్రంగా అభ్యంతరకరంగా ఉన్నాయని, అవి మహిళల గౌరవాన్ని దెబ్బతీసేలా, సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా సంస్థలు సమాజానికి మార్గదర్శకంగా ఉండాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఇలాంటి అసభ్యకర ప్రసారాలు చేయడం తగదని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మహిళల మనోభావాలను దెబ్బతీస్తాయని, వెంటనే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పత్తికొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ను కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ మెంబర్లు,జిల్లా ఉపాధ్యక్షుడు,మండల కన్వీనర్లు,ఎంపీపీలు, జడ్పిటిసిలు, వైఎస్ఆర్ పార్టీ లీగల్ సెల్ నాయకులు, పత్తికొండ నియోజకవర్గం అనుబంధ సంఘాల అధ్యక్షులు, పత్తికొండ, తుగ్గలి,మద్దికేర మండలాల మాజీ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వార్డు మెంబర్లు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా పల్లె పండుగలు

**ఉదయం న్యూస్ మా ప్రతినిధి :-**



కోసిగి,కౌతాలం, మంత్రాలయం ఈ మూడు మండలాల ప్రజలు ఈ రోజు గ్రామ, గ్రామాలలో =ఋ వ్యవస్థాపకులైన డా,, విన్సెంట్ ఫెర్రర్ గారి 106 వ జయంతి వేడుకలు ఎంతో సంతోషంగా మరియు ఘనంగా పల్లె పండుగల జరుపుకొన్నారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా డా,, విన్సెంట్ ఫెర్రర్ గారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ర్యాలీ గా వెళ్ళి పూజలు చేసి నివాళులు అర్పించడం జరిగింది .అదే విధంగా డా,, విన్సెంట్ ఫెర్రర్ ఆశయ సాధనకు తప్పకుండా కృషి చేస్తామని గ్రామాల్లో ఉన్న గ్రామ అభివృద్ధి కోసం పని చేసే గ్రామస్థాయి లీడర్స్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాగంగా వంద గల్లు, జంపాపురం, బూదురు, సుగూరు, సులేకేరి, పరమాన దొడ్డి, తండా,ఎరిగేరి, గ్రామాలల్లో ప్రత్యేకంగా జరుపుకొన్నారు ఈ సందర్భంగా ప్రత్యేక అతిథి =ఋ సంస్థ జూవతీంశీఋశ్రీ మేనేజర్ శ్రీ, ప్రసన్న గారు మాట్లాడుతూ పేదలందరూ ఐకమత్యంగా ఉండాలి మరియు పిల్లందరిని చదివించాలి, అదేవిధంగా =ఋ సంస్థ సేవలను మరింత ఎక్కువగా ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఈ సందర్భంగా కోసిగి ఏరియా కోఆర్డినేటర్ దీ. కృష్ణయ్య మాట్లాడుతూ, ఇది పేదల పండగ ఇది చాలా ప్రత్యేకమైన రోజు ఎందుకనగా డా,, విన్సెంట్ ఫెర్రర్ గారు తన ఆఖరి శ్వాస వరకు పేదల కోసమే పని చేశారు తను "మానవ సేవే మాధవ సేవ" అనే నానుడి అనుగుణంగా సేవ చేసి ఎన్నో అద్భుతాలు సాధించాడు కావున మనం కూడా కష్టం లో ఉన్న పేద వారినీ ప్రతిఒక్కరు ఆదుకోవాలి,తెలియజేయడం జరిగింది. డా, విన్సెంట్ ఫెర్రర్ గారి ఆశయసాధన లో బాగంగా గ్రామాల్లో ప్రజలు హుండీల ద్వారా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అనంతపురం వారికి అనాథ పిల్లల చదువులు మరియు చెంచుల ఆరోగ్యాలకు మరియు పేదరికం తో చాలా ఇబ్బంది పడుచున్న వారికి మా వంతు సహాయాన్ని అందించి ఆదుకుంటామని లీడర్స్ , ప్రజలు తెలియచేశారు ఈ కార్యక్రమంలో అనంతపురం నుండి శ్రీ, ప్రసన్న గారు పర్సనల్ మేనేజర్ (=ఋ). బి. కృష్ణయ్య ఏరియా కోఆర్డినేటర్. నాగేంద్ర , నరసింహులు , సురేష్ ఎశీ లు, వీరేష్ , వీరస్వామి, భాస్కర్ , ప్రవీణ్, రఘు కోఆర్డినేటర్లు, మరియు గ్రామాల ప్రజలు మరియు లీడర్స్ పాల్గొన్నారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ఆలమూరు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు....

ఉదయం న్యూస్ రుద్రవరం.



మండలంలోని ఆలమూరు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి డాక్టర్ నాగ ప్రసన్న ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి గొల్లపాములేటి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటులో భాగంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అధికారి డాక్టర్ నాగ ప్రసన్న మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దటిని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో ప్రజలకు త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ముందస్తుగా చలివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు ఇంటింటి చెత్తసేకరణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి పాములేటి నిఆదేశించారు. ఈ కార్యక్రమంలోశిలబోయిన చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు పత్తిబ్రహ్మయ్య.టిడిపి నాయకులు పత్తి బాచేపల్లి నారాయణ . పత్తిలక్ష్మీనారాయణ. ఉపాధి హామీ సహాయకుడు గురప్ప మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# తక్కువ పెట్టుబడులు గల ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి... మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు

తుగ్గలి:ఉదయం న్యూస్:



తక్కువ పెట్టుబడులు గల ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లిని ముందుగా సాగు చేయడం వల్ల రైతులు చాలా సమస్యలను ఎదుర్కోవాలని ఆయన తెలియజేశారు. ఒకేసారి పెద్ద మొత్తంలో మార్కెట్లోకి ఉల్లి రావడం వల్ల ధరలు చాలా వరకు తగ్గుతాయని,ఆగస్టు మరియు సెప్టెంబర్ నెలల్లో మేఘావృతమైన వాతావరణ పరిస్థితుల కారణంగా ఉల్లిపాయలు సరిగ్గా ఎండకపోవడం వలన ఉల్లి దుంపలు కుళ్ళిపోవడం,నిరంతర మేఘావృత వాతావరణం కారణంగా సరిగా ఉల్లిగడ్డ గట్టిపడకపోవడం,అధిక తేమ శాతం కారణంగా నిల్వ నాణ్యత తగ్గిపోవడం ద్వారా మార్కెట్ నందు ఉల్లిగడ్డకు డిమాండ్ తగ్గి ధరలు పతనమవుతాయని ఆయన తెలియజేశారు.పండించిన ఉల్లి ధరలు పతనమవడంతో రైతులు చాలావరకు నష్టపోతారని ఆయన తెలియజేశారు. కావున తక్కువ పెట్టుబడులు గల ప్రత్యామ్నాయ పంటలైనటువంటి ఆముదం,కంది,సజ్జ మరియు నీటి సదుపాయం ఉన్న రైతులు వేరుశెనగ, కంది,ఆముదం,పెసర పంటలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ మండలం నూతన తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన: సామల నవీన్ కుమార్

కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సామల నవీన్ కుమార్. జిల్లా కలెక్టర్ మంగళవారం తహసిల్దారులను డిప్టేషన్పై బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇట్టి ప్రక్రియలో భాగంగా కోహెడ మండలం తహసిల్దారుగా సామల నవీన్ కుమార్, నయాబ్ తహసిల్దార్ కోహెడ, తహసిల్దార్ పిఎసి గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు.మరియు మండల గిర్దవార్ గా ఆర్. సంజీవ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు బి. రాములు, గిర్దవార్ బి. ఎల్లయ్య, మండల సర్వేయర్ జైపాల్ గౌడ్, గ్రామ పాలన అధికారులు, మీ సేవ, భూభారతి ఆపరేటర్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొని నూతన తహసిల్దార్ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానం చేశారు.

## కొలిమిగుండ్లలో ఈనెల 11న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటన...

కొలిమిగుండ్ల ఏప్రిల్ 9 (ఉదయం న్యూస్):




కొలిమిగుండ్ల గ్రామంలో ఈనెల 11న రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటిస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి గురువారం నాడు తెలిపారు. ముందుగా కొలిమిగుండ్ల మండల కేంద్రంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తారు. అనంతరం మండలంలోని 15 గ్రామాలలో నూతనంగా నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లు, ఓవర్ హెడ్ ట్యాంకులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి బహిరంగ సభలో పాల్గొని తన ప్రసంగాన్ని వినిపిస్తారు. కావున మండలంలోని నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని మూలే రామేశ్వర్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వర్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి వి ఆర్ లక్ష్మీరెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, కృష్ణ రంగారెడ్డి, గొంగటి హుస్సేన్ రెడ్డి, అంబటి వివేకానంద రెడ్డి, అంబటి ప్రకాష్ రెడ్డి, లోకే పల్లె మధుప్రసాద్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రమణమ్మ, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రుద్రవరం మండలం తాసిల్దార్ గా నాగ వీణ.

ఉదయం న్యూస్ రుద్రవరం.




రుద్రవరం మండలం తాసిల్దారుగా నాగవీణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న ధోని ఆల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో మంగళగిరి లోని భూ పరిపాలన శాఖ ప్రధాన కమిషనర్ కార్యాలయంలో సిసిఎల్ఏ గా విధులు నిర్వహిస్తున్న నాగ వీణను రుద్రవరం మండల తాసిల్దారుగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో ఆమె తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యాలయంలో అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బాధ్యతలు స్వీకరించిన తాసిల్దారును అధికారులు సన్మానించారు.

# మద్యం మత్తులో కానిస్టేబుల్ సభ్య సమాజానికి ఏం మెసేజ్ ఇద్దామని...

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఇబ్రహీంపట్నం సమీప హైవేపై మద్యం మత్తులో కానిస్టేబుల్ తాగి తందనాలాడితే ఎలా నిలదీసిన యువకుడు కానిస్టేబుల్..యువకుడు మధ్య వాగ్వివాదం.చట్టాన్ని కాపాడే చేతులే,మత్తులో రచ్చ చేస్తుంటేహైవే సాక్షిగా ఖాకీకి,మచ్చ తెస్తున్న బాధ్యతారాహిత్యం!ఖాకీ రంగుకు మచ్చమత్తు లో దౌర్జన్యంమద్యం తాగి వీరంగం.నిన్ను నమ్మిన ప్రజలకు,ఇదేనా నువ్ ఇచ్చే బహుమానం? బండి ఎక్కి వేగంతో,బారికేడ్లను ఢీకొట్టి పోలీసునని గర్వంతో, నిలదీస్తే దౌర్జన్యమా, సమాజానికి ఆదర్శంగా నిలవాల్సిన రక్షక భటే మత్తులో తూగుతూ సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటమాడాడు. ఇబ్రహీంపట్నం మండలం సమీపంలోని జాతీయ రహదారిపై మద్యం మత్తులో ఉన్న ఓ కానిస్టేబుల్ బైక్ నడుపుతూ రోడ్డుపై ఉన్న వేగ నియంత్రణ బారికేడ్లను బలంగా ఢీకొట్టాడు. నిబంధనలు అమలు చేయాల్సిన వారే ఇలా,అదృష్టవశాత్తూ ఆ సమయంలో వాహనాలు ఏవీ పక్కన లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. నిబంధనలు అమలు చేయాల్సిన వారే ఇలా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

నిలదీసిన ప్రయాణికుడు పోలీసుల మధ్య వాగ్వాదం.

ప్రమాదం జరిగిన సమయంలో అదే మార్గంలో ప్రయాణిస్తున్న ఒక యువకుడు వెంటనే స్పందించి కానిస్టేబుల్ వాహనాన్ని అడ్డుకున్నాడు. కానిస్టేబుల్ దిగుతున్న క్రమంలో ఆయన విపరీతమైన మద్యం మత్తులో ఉండటాన్ని గమనించిన యువకుడు. "సమాజాన్ని బాగు చేయాల్సిన పోలీసులే ఇలా తాగి తందనాలాడితే ఎలా? అంటూ ధ్వజమెత్తాడు. దీంతో కానిస్టేబుల్‌కు, యువకుడికి మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం చోటుచేసుకుంది. యూనిఫాంలో ఉండి ఇలాంటి పనులేంటని యువకుడు ప్రశ్నించడంతో అక్కడ ఉత్కంఠ నెలకొంది.

టెస్ట్ చేయాల్సిందేనని పట్టుబట్టిన యువత..

సదరు కానిస్టేబుల్ మద్యం సేవించాడని గట్టిగా ఆరోపించిన యువకుడు, ఆయనకు వెంటనే బ్రీత్ అనలైజర్ పరీక్ష నిర్వహించాలని పట్టుబట్టాడు. పోలీసులు ఒకరికి ఒకరు కొమ్ము కాచుకోకుండా, చట్టం ముందు అందరూ సమానమేనని నిరూపించాలని డిమాండ్ చేశాడు. ఈ తతంగమంతా వీడియో తీయడంతో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఉన్నతాధికారులు స్పందించి సదరు కానిస్టేబుల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ప్రసన్న బండ్లమాంబ రాజ్యమాత దేవి బ్రహ్మోత్సవాల లో పాల్గొన్న ప్రభుత్వ మాజీ సలహాదారు నాగార్జున రెడ్డి గారు



ప్రతినిధి పోరుమామిళ్ల

పోరుమామిళ్ల మండలం యారసాల గ్రామ సమీపంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఈ శ్రీ ప్రసన్న బండ్లమాంబ రాజ్యమాత దేవి బ్రహ్మోత్సవాలు ఈనెల 5వ తారీఖు నుండి ఏడో తారీఖు వరకు అత్యంత ఘనంగా జరిగాయి వేలాది మంది భక్తులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి గారు మాట్లాడుతూ. శ్రీ ప్రసన్న బండ్లమాంబ. శ్రీ రాజమాత దేవి. గారు 19/2/2018 రోజున ఆలయానికి భూమి పూజ చేసి ఆలయం నిర్మించడం జరిగింది. మా తల్లి పోతిరెడ్డి కృష్ణమ్మ గారు అమ్మవారికి ఉత్సవ విగ్రహాలను ఇవ్వడం జరిగిందని అన్నారు. అమ్మవారు ప్రతి సంవత్సరం ఇక్కడికి రావడం. వేలాది మంది భక్తులు వచ్చి అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి. ఉద్యోగాలు లేని వారికి ఉద్యోగ ప్రాప్తి . సమస్యలు ఉన్నవారు అమ్మవారి కి చెప్పుకోవడం ఆ సమస్య లు సమసిపోవడం. జరుగుతున్నదని భక్తుల నమ్మకం. బెంగళూరు నగరంలో అమ్మవారి గుడి ఆశ్రమం నిర్మించారు. అలాగే రాష్ట్రంలో అనేక చోట్ల అమ్మవారి గుడి ఆశ్రమాలు ఉన్నాయి. శ్రీ రాజమాత దేవి . సధర్మ సాధన నిలయం చంద్ర రావు. ప్రకాశం జిల్లా. అనుబంధ సంస్థగా వెలసి భక్తులందరి. మనోభీష్టములు నెరవేర్చుచూ ఎల్లప్పుడూ పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు . జరుగుచున్నాయి. శ్రీ రాజమాత దేవి గారు ఈనెల 15వ తారీకు వరకు ఇక్కడే ఈ గుడి ఆవరణలో ఉంటారని భక్తులు అమ్మవారిని దర్శించుకునే దానికి మంచి అవకాశం ఉంటుందని కావున. అమ్మవారిని దర్శించుకునే వారు వచ్చి దర్శించుకొని ఆమె ఆశీస్సులు పొందగలరని నాగార్జున రెడ్డి గారు అన్నారు.

# డాక్టర్. ఎండి. డిసి తిరుపతిరావు సీనియర్ వైద్యులు: చైతన్య హాస్పిటల్ కరీంనగర్

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



డాక్టర్. ఎండి. డిసి తిరుపతిరావు సీనియర్ వైద్యులు: చైతన్య హాస్పిటల్ కరీంనగర్ మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రేగు క్యాన్సర్ కేసుల సంఖ్య పెరుగుతోంది.సలహాలు: అవగాహన ఉండటం వల్ల ప్రాథమిక దశలోనే గుర్తించి ప్రాణాలను కాపాడుకోవచ్చు ప్రేగు క్యాన్సర్ ఎందుకు వస్తుంది కారణాలు:ఇది అని చెప్పలేకపోయినా, ఈ క్రింది అంశాలు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి.ఆహారపు అలవాట్లు: పీచు పదార్థంతక్కువగా ఉండటం, ఎక్కువ మొత్తంలో రెడ్ మీట్ మటన్, మరియు ప్రాసెస్ చేసిన మాంసంతీసుకోవడం. వయస్సుసాధారణంగా 50 ఏళ్లు పైబడిన వారిలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది, కానీ ఇటీవల కాలంలో యువతలో కూడా కనిపిస్తోంది.

# సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయిన: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నుంచి లక్ష రూపాయలు కాజేసిన కేటుగాడు.

వికసిత్ భారత్ పథకం పేరుతో నమ్మబలికిన నిందితుడు.అర్హుల జాబితా పంపిస్తే రూ.10 లక్షల రుణాలు అంటూ మోసం,

ఒక్కొక్కరికి రూ.2,500 చొప్పున రూ.లక్ష ప్రాసెసింగ్ ఫీజు వసూలు,

ఫోన్ పే ద్వారా డబ్బులు పంపిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.

మళ్లీ డబ్బులు అడగడంతో బయటపడిన మోసం

వెంటనే జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసిన పల్లా రాజేశ్వర్ రెడ్డి

కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

# హైదరాబాద్ కలెక్టరేట్ లో సమతా కిచెన్ ప్రారంభించిన: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



దివ్యాంగులకు బ్యాటరీ వీల్ చైర్లు, ట్రాన్స్ జెండర్లకు ఈఆర్ ఎస్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, సమతా కిచెన్ ఫౌండేషన్ మయూర్ పలువురు ముఖ్య నేతలు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.

సమతా కిచెన్ ప్రారంభించుకున్నందుకు శుభాకాంక్షలు.

ట్రాన్స్ జెండర్లకు ఈఆర్ఎస్ కింద చెక్కులు పంపిణీ చేసుకుంటున్నాం

దివ్యాంగులకు బ్యాటరీ వీల్ చైర్లు పంపిణీ చేసుకున్నాం.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తుంది.

అందులో భాగంగా దివ్యాంగులు,ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేక కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది

# ఖరీఫ్ సీజన్‌లో న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా

**రూ.41,534 కోట్లు కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం**

న్యూఢిల్లీ, ఉదయం న్యూస్



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బడ్జెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది.కాగా, జైపూర్ మెట్రో ఫేజ్–2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి–మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్–సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. రాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ రిఫైనర్ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది–కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి–2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

# నేటి నుండి గుంతకల్--బోధన్, కాచిగూడ--గుంతకల్ ప్యాసింజర్ రైళ్లు రద్దు

తుగ్గలి/మద్దికేర:ఉదయం న్యూస్:



గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని గల గుంతకల్--బోధన్,కాచిగూడ-- గుంతకల్ ప్యాసింజర్ రైళ్లను డబ్లింగ్ పనులలో భాగంగా తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు రైల్వే శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గుంతకల్--బోధన్ (57411) రైలును 10వ తేదీ శుక్రవారం నుండి 18వ తేదీ శనివారం వరకు 9 రోజులపాటు తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు రైల్వే ఉన్నతాధికారులు తెలియజేశారు.అదేవిధంగా కాచిగూడ-- గుంతకల్ (57412) ప్యాసింజర్ రైలును 11వ తేదీ శనివారం నుండి 19వ తేదీ ఆదివారం వరకు 9 రోజులపాటు తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు రైల్వే ఉన్నతాధికారులు తెలియజేశారు.రైల్వే డబ్లింగ్ పనులలో భాగంగా మహబూబ్ నగర్ రైల్వే స్టేషన్ పరిధిలోని విద్యుత్ మరియు సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు కొరకు తాత్కాలికంగా ఈ రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే ఉన్నతాధికారులు తెలియజేశారు.ఈ విషయాన్ని రైల్వే ప్రయాణికులు అందరూ గమనించాలని రైల్వే ఉన్నత అధికారులు తెలియజేశారు.

## జీవన్ రెడ్డిపై..టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అసహనం

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



కాంగ్రెస్ పార్టీకి కొన్నిరోజుల క్రితం రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డిపై ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు. ముఖ్యమంత్రిపై విమర్శలు జీవన్ రెడ్డికి సరికాదని అన్నారు. ఎమ్మెల్యేలందరూ కలిసి ఆయనను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారని తెలిపారు.నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ఇప్పుడు చేపడుతున్న పద్ధతికి తాము వ్యతిరేకమని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జనాభా ఆధారంగా పునర్విభజన చేస్తే దక్షిణ భారతదేశం నష్టపోతుందని అన్నారు. దక్షిణ భారతదేశానికి అన్యాయం జరగకూడదనే తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కాదని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఈ రెండు పార్టీలు కలిసిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై చేస్తున్న విమర్శలకు ఆధారాలు ఉంటే హరీశ్ రావు చూపించాలని డిమాండ్ చేశారు. తాము చర్చకు సిద్ధమని సవాల్ చేశారు.

## మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు



**ఉదయం న్యూస్ నందికొట్కూర్ ఏప్రిల్ 9:**

నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని నంది కాలేజీలో సెన్సస్ కార్యక్రమానికి సంబంధించిన ఎనిమినేటర్లకు ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ శిక్షణలో ఎనిమినేటర్లకు జనగణన విధానాలు, డేటా సేకరణ పద్ధతులు, సాంకేతిక అంశాలపై సమగ్ర అవగాహన మున్సిపాలిటీ కమిషనర్ జి .వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సెన్సస్ ఆఫీసర్ నాగరాజు, నందికొట్కూరు మున్సిపాలిటీ సెన్సస్ టెక్నికల్ ఆఫీసర్ రంగస్వామి, ట్రైనర్లు రియాజ్ భాషా, ఉషేన్ పాల్గొని ఎనిమినేటర్లకు శిక్షణ ద్వారా ఎనిమినేటర్లు సక్రమంగా బాధ్యతలు నిర్వహించాలని అధికారులు సూచించారు.

## సేవా భావంతో కుటుంబాన్ని దత్తతు

**నందికొట్కూర్ సింగిల్ విండో చైర్మన్ మూర్తుజావలి**

**ఉదయం న్యూస్ నందికొట్కూరు ఏప్రిల్ 9:**



ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి 4 కార్యక్రమం లో మార్గదర్శిగా మూర్తుజవల్లి సమాజ సేవ పట్ల ఉన్న నిబద్ధతతో ఒక బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకుని ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆ కుటుంబంలోని నాగరాజు అనే యువకుడు గ్రూప్-2 పరీక్షలకు సిద్ధమవుతున్న సందర్భంలో, అతని విద్యాభ్యాసానికి అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందిస్తున్నారు. పేదరికం వల్ల చదువు ఆగిపోకుండా, యువత తమ లక్ష్యాలను సాధించాలనే ఉద్దేశంతో నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ మూర్తుజవల్లి తీసుకున్న ఈ నిర్ణయం ప్రశంసనీయమైంది. అతని సహాయంతో నాగరాజు తన లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగుతున్నాడు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరింత మంది ముందుకు రావడానికి ప్రేరణగా నిలుస్తూ, విద్యా ప్రాధాన్యతను పెంపొందిస్తున్నాయి. అదేవిధంగా నంద్యాల పార్లమెంటు ఇంచార్జ్ మంద్ర శివానంద రెడ్డి ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అద్వర్యలో మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషిచేస్తానని తెలియజేశారు.

## ఏబీఎన్ రాధాకృష్ణపై కేసు నమోదుచేయాలి

### నియోజకవర్గపు వైఎస్ఆర్సిపి శ్రేణుల డిమాండ్

**ఉదయం న్యూస్. నందికొట్కూరు ఏప్రిల్ 9:**



బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి డాక్టర్ సుధీర్ దారా సూచన మేరకు నందికొట్కూరు నియోజకవర్గం వైసీపీ నాయకులు ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లపై అనుచిత వ్యాఖ్యల కథనాలు ప్రచురించడం వైఎస్ఆర్సిపి నాయకుల మహిళను ఆమనపరిచినట్లేనని ఆగ్రహం చెంది ఏబీఎన్ ఎండి వేమూరి రాధాకృష్ణపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కేసు నమోదు చేయాలని నియోజకవర్గం వైయస్ఆర్సీపీ నాయకులు మన్సూర్, పుల్లెల దివ్య,జగదీశ్వర్ రెడ్డి, తిరుమలేష్ రెడ్డి, జబ్బర్,నాగార్జున రెడ్డిలు నందికొట్కూరు పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం లకు వినతిపత్రం ఇచ్చి ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ నుండి పటేల్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ "రాధాకృష్ణ డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేస్తూ, ఆంధ్రజ్యోతి దినపత్రికను మరియు రాధాకృష్ణ పోస్టర్లను తగులబెట్టి తమ నిరసనను తెలియజేశారు. ముఖ్యంగా వైఎస్ఆర్సిపి నాయకుల మహిళలకు నాయకురానులకు బహిరంగంగా క్షమాపణ చెప్పేంతవరకు రాస్తారోకోలు ర్యాలీలు నిర్వహిస్తామని మండిపడ్డారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ రాధాకృష్ణపై చర్య తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య వైసీపీ నాయకులు,సురేష్ యాదవ్, మాధురి గౌడ్, అశోక్ రెడ్డి, ఓంకార్ రెడ్డి, కృష్ణారెడ్డి,రమణ, బంగారం, హసీనా, సులోచనమ్మ, జనార్ధన్ గౌడ్, నాయకులు,మహిళా నేతలు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధిని వేగవంతం చేయ్యాలి.... నాగరాజు.

**:- నియోజకవర్గ జిడిపి పెంపుదలకు కృషి చేయ్యాలి.**

**ఉదయం న్యూస్. ...నందికొట్కూర్ ఏప్రిల్ 9.**



నియోజకవర్గ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజల యొక్క ఆదాయాన్ని పెంచుకునే విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని ఆయన పి4 సిబ్బందికి నియోజకవర్గ ప్రత్యేక అధికారి నాగరాజు సూచించారు. గురువారం స్థానిక పి4 కార్యాలయంలో సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పి ఫోర్ ను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తుందన్నారు. అందుకు అనుగుణంగా ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం ఉపాధి అవకాశాలను విస్తరించడం స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడం కోసం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని ఆయన అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని వేగవంతం చేయడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి నాగరాజు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నందికొట్కూరు యూనిట్ అధికారి హరి తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 9 నుండి 23 వరకు పోషణ పక్వాడ కార్యక్రమాలు -- సమర్ధవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**ఉదయం న్యూస్**



మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 9 నుండి 23 వరకు నిర్వహించబడుతున్న పోషణ పక్వాడ కార్యక్రమాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో 8వ పోషణ పక్వాడ సంబంధించిన పోస్టర్లు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ మరియు ప్రైవేట్ మేటర్నిటీ ఆసుపత్రుల్లో కూడా పోషణ పక్వాడ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకుని మాతృశిశు ఆరోగ్య సేవలను సమగ్రంగా అందించాలన్నారు. రెండు సంవత్సరాల లోపు పిల్లల మెదడు అభివృద్ధి దృష్ట్యా మొబైల్, టీవీ వంటి స్క్రీన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. అలాగే ప్రాసెస్డ్ ఫుడ్స్, రెడీ-టు-కుక్ మరియు రెడీ-టు-ఈట్ ఆహార పదార్థాల వినియోగాన్ని తగ్గించి, సహజ మరియు ఇంటి వంట ఆహారాన్ని ప్రోత్సహించాలన్నారు. ఇవి అధిక సోడియం, ఎమల్సిఫైయర్లు, స్టెబిలైజర్లు కలిగి ఉండటం వల్ల ఆరోగ్యానికి హానికరమని తెలిపారు. చిప్స్, కుర్కురే వంటి జంక్ ఫుడ్స్‌కు బదులుగా శెనగలు, పప్పులు, పల్లీలు, పాప్‌కార్న్, పండ్లు వంటి ఆరోగ్యకరమైన స్నాక్స్‌ను వినియోగించాలని సూచించారు. కుటుంబంలో పురుషుల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆరోగ్యకరమైన స్నాక్స్ తయారీ, శిశు ఉపాహార (వీనింగ్ ఫుడ్) తయారీ పోటీలు నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా తక్కువ ఖర్చుతో, స్థానికంగా లభించే పదార్థాలతో తంద్రుల కోసం బొమ్మల తయారీ పోటీలు నిర్వహించాలని సూచించారు. పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం బొమ్మలు మరియు కథా పుస్తకాల దానం కార్యక్రమాలను ప్రోత్సహించాలని, సమాజం చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పోషణ పక్వాడ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సంబంధిత శాఖలు, ప్రజాప్రతినిధులు, సమాజంలోని అన్ని వర్గాలు కలిసి పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.





## గ్రామదేవతల సేవలో ఎమ్మెల్యే సోమిరెడ్డి

**ఉదయం న్యూస్** ముత్తుకూరులో శ్రీ మారెమ్మ సహిత తాళ్లమ్మ, కృష్ణపట్నంలో శ్రీ మారెమ్మ తల్లిని దర్శించుకున్న సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిఅమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజల నిర్వహణగ్రామదేవతల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించిన సోమిరెడ్డి

## విధులకు గైర్హాజరు అయితే కఠిన చర్యలు

**- ఆన్‌లైన్ హాజరు లోపాలపై షోకాజ్ నోటీసు**

**బేతంచెర్ల : ఉదయం న్యూస్**



: విధులకు గైర్హాజరు అయితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. గురువారం బేతంచెర్ల మండలం ఆర్.కొత్తపల్లె గ్రామంలోని స్వర్ణ గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది ఆన్‌లైన్ హాజరు నమోదును పరిశీలించారు. విధులకు హాజరుకాని పంచాయతీ గ్రేడ్-5 సిబ్బంది మరియు వీఆర్వోపై షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సిబ్బంది ఎవరెవరు ఏ విధులు నిర్వహిస్తున్నారనే అంశంపై కలెక్టర్ వివరణ కోరారు. సచివాలయంలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లను సమగ్రంగా పరిశీలించి,వాటి నిర్వహణపై సూచనలు ఇచ్చారు. సచివాలయ ఆవరణలోపరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. పబ్లిక్ పర్సెప్షన్ సర్వేలో సాధించిన పురోగతి,ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు,వాటిపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నారా లేదా అనే అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

రీసర్వేకు సంబంధించి వీఆర్వో,సర్వేయర్ అందుబాటులోలేరని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా,వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన సచివాలయ సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అలాగే ప్రజా ఫిర్యాదుల విభాగం

## రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు....

**2027 మార్చికి 1.12 కోట్ల పాస్ పుస్తకాల పంపిణీ ఇక భూ రికార్డులు ఎవరూ తారుమారు చేయలేరు**

**లక్షల ఎకరాల ఇనాం భూముల్ని 22ఏ నుంచి తొలగింపు ఆటో మ్యుటేషన్ తర్వాత నేరుగా ఇంటికే పాస్ పుస్తకం**

**రాజధాని నిర్మాణానికి రూ.2 లక్షల కోట్లని తప్పుడు ప్రచారం**

**అధికారంలో ఉంటే విధ్వంసం...లేకపోతే బెదిరింపులు**

**మినీ గోవాగా సూర్యలంక బీచ్ అభివృద్ధి**

**సూరేపల్లి 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



వేమూరు,:- **ఉదయం న్యూస్** రాష్ట్రంలో భూ సమస్యలను లేకుండా చేసేందుకు ప్రభుత్వం పని చేస్తోందని, 2027 మార్చి నాటికి 1.12 కోట్ల పట్టదారు పాసుపుస్తకాలను పంపిణీ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా అవినీతికి తావు లేకుండా పాసుపుస్తకాలు అందింస్తున్నామని తెలిపారు. ఆటో మ్యుటేషన్ తర్వాత నేరుగా ఇంటికి పాస్ పుస్తకాలను పంపాలని అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం సూరేపల్లి గ్రామంలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శించారు. వేదికపై రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. వారి సమక్షంలోనే పొలం వివరాలను అధికారులతో చదివి వినిపించారు అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పభుత్వంలో ప్రజల భూమిపై కన్నేసి కబ్జాలు చేశారు. ప్రశ్నించిన వారిని కట్టడి చేసేందుకు బ్లాక్ మెయిల్ చేశారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రతీ గ్రామంలో, ప్రతి ఇంటిలో భూ వివాదాలకు తెరలేపి భయానక వాతావరణం సృష్టించారు. పట్టాదారు పాస్ పుస్తకాలపైనా జగన్ తన ఫోటో వేసుకున్నాడు. సరిహద్దు రాళ్లపైనా బొమ్మలు చెక్కించుకున్నాడు. ఇందుకోసం వందల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారు. వారు అధికారం నుంచి దిగిపోయినా పాపాలు, అక్రమాలు ఇంకా వెంటాడుతున్నాయి. అంతలా రెవెన్యూ వ్యవస్థను నాశనం చేశారు. ప్రజల ఆస్తులకు భద్రత, ప్రజల జీవితాలకు భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో ప్రతీ నెల నేను స్వయంగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నాను. భూమి అనేది ఆస్తి మాత్రమే కాదు. భద్రత, జీవనాధారం. అర్జీల్లో రెవెన్యూ సమస్యలవే ఎక్కువగా ఉంటున్నాయి. అందుకే భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలని సంకల్పించాం. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం కోసం రీ సర్వే 2.0 చేపట్టాం. రాష్ట్రంలో మొత్తం 16,816 గ్రామాల్లో రీ సర్వే చేయాల్సి ఉండగా, ఇప్పటికే 6,976 గ్రామాల్లో పూర్తి చేశాం. 2027 మార్చి నాటికి రీ సర్వే పూర్తి చేసి ప్రతి ఒక్కరికి రాజముద్రతో కొత్త పాసుపుస్తకాలు ఇస్తాం. ఈ జనవరి నుంచి మార్చి వరకు 21.23 లక్షల కొత్త పాసుపుస్తకాలు ఇచ్చాం. ఈ నెలలో 356 గ్రామాల్లో 1,56,433 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. జూలై నాటికి మరో 9 లక్షల పట్టాదారు పుస్తకాలు ఇస్తాం. 11,099 గ్రామాల్లో కొత్తగా ఇవ్వాల్సిన 80 లక్షలు పాస్ పుస్తకాలను వచ్చే ఏడాది మార్చి నాటికి పంపిణీ చేస్తాం. 1.10 కోటి మందికి పాస్ పుస్తకాలు ప్రజలకు అందిస్తాం. కరెన్సీకి వాడే టెక్నాలజీనే పాస్ పుస్తకాలకూ వాడుతున్నాం. భవిష్యత్‌లో ఎవరూ రికార్డులు తారుమారు చేయలేరు. రాజీలేకుండా మూడుసార్లు పట్టాదారుకు చెప్పి ఈ కేవైసీ చేస్తున్నాం. రికార్డులు ట్యాంపరింగ్ చేయకుండా వాటిని భద్రపరిచేందుకు బ్లాక్ చైన్ టెక్నాలజీ తీసుకొచ్చాం. క్యూఆర్ కోడ్ పెట్టాం. రికార్డుల లాకర్ సిస్టమ్ తెచ్చాం. దీని ద్వారా భూ యజమానులు ఆధార్, ఈ కేవైసీ ఇచ్చి తమ భూముల రికార్డులు లాక్ చేసుకోవచ్చు. రికార్డ్ లాకింగ్ అనేది రక్షణ కవచంగా ఉంటుంది. ప్రజల ఆస్తులకు, భూములకు రక్షణ కల్పించేందుకు ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశాం."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**లక్షలాది ఎకరాలకు విముక్తి**

"1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను 22ఏ నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నాం. అలాగే ఇతర సర్వీస్ ఇనాంలోని మరో లక్ష ఎకరాల భూములకూ విముక్తి కల్పించేందుకు 2019లోనే ఆర్డినెన్స్ తెచ్చాం. 2016కు ముందు ఏదైనా ప్రభుత్వ హౌసింగ్ స్కీంలో పట్టా పొందిన ప్రతి ఇంటికీ రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యాన్ని కల్పించాలని నిర్ణయించాం. ఈ నిర్ణయం దాదాపు 75 లక్షల పేద కుటుంబాలకు వరంగా మారనుంది. 2016 ముందు పట్టా కలిగిన యజమాని... నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు, విక్రయించేందుకు, గిఫ్ట్ డీడ్‌గా ఇచ్చేందుకు అవకాశం ఏర్పడుతుంది. 22-ఏ నిషేధిత భూముల జాబితాను పూర్తిగా సంస్కరిస్తున్నాం. గత ప్రభుత్వంలో 14 లక్షల ఎకరాల పట్టా భూముల్ని 22ఏలో పెడితే గుర్తించాం. 22ఏపై కలెక్టర్ అధికారాలు వికేంద్రీకరిస్తున్నాం. జేసీ, ఆర్డీవోలకు కొన్ని అధికారాలు బదలాయించాలని నిర్ణయించాం. దీంతో సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయి. వెబ్‌ల్యాండ్ తప్పులు సుమోటోగా సరిదిద్దేలా ఆర్డీవోలు, తహశీల్దారులకు అధికారం ఇస్తాం. ఇప్పటికి 13.59 లక్షల ఎకరాల భూమి ఫ్రీహోల్డ్ కింద ఉంది. ఇందులో అర్హత కలిగిన 9.25 లక్షల ఎకరాల భూములపై యాజమాన్య హక్కులు కల్పిస్తాం. నిలుపుదల ఉత్తర్వులను ఎత్తివేస్తున్నాం. భూ వినియోగ మార్పులు, మిస్సింగ్ సర్వే నంబర్ల సేవలను త్వరలో ప్రారంభిస్తున్నాం. జూన్ 2024 నుంచి ఇప్పటివరకు 9 లక్షల భూ లావాదేవీలు ఆటో-మ్యూటేషన్ చేశాం. సేల్, బహుమానం, పార్టీషన్ డీడ్స్‌లో 100 శాతం ఆటో-మ్యూటేషన్ తీసుకొచ్చాం. పట్టణ ప్రాంతంలోని ఆస్తులను కూడా ఆటోమ్యూటేషన్‌లోకి తీసుకువచ్చాం. ఇకపై పాస్‌బుక్ కోసం అధికారులు చుట్టూ, కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగాల్సిన అవసరం ఉండకూడదు. ఆస్తి అమ్మితే నేరుగా మీ ఇంటికే పాస్ బుక్ వస్తుంది. ఆటోమ్యుటేషన్ తో పాటు, పాస్ బుక్ కూడా ప్రింట్ చేసి నేరుగా యజమానికి ఇంటికి అధికారులు పంపాలి. వారసత్వంగా వస్తున్న భూముల విషయంలోనూ సంస్కరణలు తెచ్చాం. రూ.10 లక్షల లోపు ఆస్తులకు రూ.100, రూ.10 లక్షల పైబడి ఆస్తులకు రూ.1,000తోనే రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం తెచ్చాం. రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి ఎదురు చూడకుండా స్లాట్ బుకింగ్ విధానం తెచ్చాం. ప్రభుత్వం కంటిన్యూ అయి ఉంటే ఇలాంటివన్నీ ఎప్పుడో అమల్లోకి వచ్చేవి. కుటుంబ సభ్యులతో ఆస్తి వివాదాల విషయంలో పంతాలకు పోవద్దు. కన్నతల్లిని కోర్టుకు ఈడ్చిన వ్యక్తి ఆదర్శం కాదు. మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి. పొలం గట్లు దగ్గర ఒక సెంటు కోసం కొట్లాడుకుని పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతుంటారు. కక్షలకు దూరంగా ఉండి గౌరవంగా బ్రతుకుదాం. భూ వివాదాలు ఉండే గ్రామాలను కలెక్టర్లు గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి." అని సీఎం చంద్రబాబు సూచించారు.

# మంగళం - రేణిగుంట రోడ్డు అభివృద్ధికి ముందడుగు

**రేణిగుంట ఉదయం న్యూస్**



తిరుపతి నగర ప్రజల చిరకాల స్వప్నమైన మంగళం ఆర్టిఓ ఆఫీసు నుండి శెట్టిపల్లి మీదుగా రేణిగుంట రోడ్డు వరకు నిలిచిపోయిన రహదారి నిర్మాణ పనులను పునరుద్ధరించే దిశగా కీలక అడుగు పడింది.మంగళం వద్ద తెలుగు గంగ పైప్‌లైన్ పనులకు తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు.భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, గ్రీనరీ బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్.మంగళం నుండి రేణిగుంట రోడ్డు వరకు సుమారు 2.9 కిలోమీటర్ల పొడవు గల ఈ రహదారి పనులు 2019 నుండి నిలిచిపోయాయి.తెలుగు గంగ పైప్‌లైన్ పనుల కోసం తుడా ఆధ్వర్యంలో తుడా నిధుల నుండి ?2.9 కోట్లు కేటాయించడం జరిగింది.2019లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం టి టి డీ సౌకర్యార్థం ?19.5 కోట్లతో ఈ రోడ్డు పనులను మంజూరు చేసినప్పటికీ,పనులు ఆగిన వైనం.తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి చొరవతో తిరిగి పైప్ లైన్ పనులకు తుడా నిధులు కేటాయింపు.ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ: ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అత్యంత వేగంగా పైప్‌లైన్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.పైప్‌లైన్ షిఫ్టింగ్ పనులు పూర్తయితే, ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న రోడ్డు నిర్మాణానికి ఉన్న అడ్డంకులు పూర్తిగా తొలగి శెట్టిపల్లి మీదుగా రేణిగుంట రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ డా యన్ వి శ్రీకాంత్ బాబు ఎస్ ఈ రవీంద్రయ్య, రెవెన్యూ, తుడా అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు మరియు కూటమి స్థానిక నాయకులు,కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## గర్భిణీలు మరియు పిల్లలు ఆరోగ్యంగా ఉండేలా చూడండి



**ఆత్మకూరు ఉదయం న్యూస్**

ఆత్మకూరు ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో గురువారము ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషన్ పక్షదాన్ కార్యక్రమంలో వైద్యాధికారి రాయుడు మాట్లాడుతూ గర్భిణీలు మరియు పిల్లలలో పోషక లోపాన్ని తగ్గించి ఆరోగ్యంగా ఉండేలా చూడాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న గుడ్డు, పాలు, బెల్లంపల్లిలు, ఖర్జూర బాగా తీసుకోవాలని గర్భిణీలకు తెలియజేశారు. అలాగే బిడ్డ పుట్టిన తర్వాత కూడ అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని తెలిపారు. పిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే పోషకాహారాలను తినిపించాలని మరియు వారికి స్మార్ట్ ఫోన్ లను అలవాటు చేయకుండా రోజు ఆట పాటలతో కూడిన వ్యాయామాలు నేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారి కోటేశ్వరి, సూపర్వైజర్ కోమలి, వైద్యశాల సిబ్బంది చెంచులక్ష్మి అంగన్ వాడి కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సాధన విద్యానికేతన్ పాఠశాల నందు ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**తుగ్గలి: ఉదయం న్యూస్**



**మొదటి వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులు రాక.**

**విద్యార్థులచే పలు సాంస్కృతక కార్యక్రమాలు నిర్వహణ.**

**పాఠశాల కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్.**

మండల కేంద్రమైన తుగ్గలిలో గల సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం రోజున పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు సాధన విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి వార్షికోత్సవ వేడుకలకు శంకరానందగిరి డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్కే నాయుడు,గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సర్జన్ గోల్డ్ మెడలిస్ట్ శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు విలువైన సందేశాలను తెలియజేస్తారని ఆయన తెలియజేశారు.వీరితో పాటుగా పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్, తుగ్గలి మండల విద్యాధికారులు మాలతి,రమా వెంకటేశ్వర్లు,తుగ్గలి ఎస్సై నరేష్,తుగ్గలి మెడికల్ ఆఫీసర్ కిరణ్,కల్లూరు పిడి హుకుం సింగ్ లు కూడా ముఖ్య అతిథులుగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు హాజరవుతారని ఆయన తెలియజేశారు.పాఠశాల ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కావున శుక్రవారం రోజున మధ్యాహ్నం నుండి నిర్వహించే ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాఠశాల కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ తెలియజేశారు.

## గంగమ్మ జాతర ఆహ్వాన పత్రిక అందుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.



**రేణిగుంట ఉదయం న్యూస్**

తిరుపతి ప్రజల ఆరాధ్య దైవం, గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభం కానున్న నేపథ్యంలో, తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ని ఆలయ కమిటీ మర్యాదపూర్వకంగా కలిసింది.గురువారం తుడా కార్యాలయంలో తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని కలిసిన ఆలయ కమిటీ ఛైర్మన్ మహేష్ యాదవ్ మరియు కమిటీ సభ్యులు, జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.లి

## ఎదురుగట్ల చెరువు లోకి గోదావరి జలాలు , రైతుల ఆశలు నెరవేర్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిది ఉదయం న్యూస్**

ఏప్రిల్ 09 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామ చెరువులోకి గోదావరి జలాలు చేరడంతో గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. చెరువు నిండుగా నీటితో కళకళలాడుతుండగా, గంగమ్మ తల్లికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ---ఎదురుగట్ల చెరువుకు గోదావరి జలాలు చేరడం వెనుక ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరంతర శ్రమ అని , కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న చిత్తశుద్ధి వల్లే ఈ రోజు చెరువు నిండుగా నీటితో కళకళలాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. సోయినేనీ కరుణాకర్. గ్రామ సర్పంచ్ కదారి తిరుపతి సంధ్య అడిక శ్రీనివాసరెడ్డి, జైపాల్ రెడ్డి పొన్నం మల్లేశం , నేదూరీ నరసయ్య, పాలకుర్తి శంకరయ్య రోమాల ప్రవీణ్ , వంగపల్లి మల్లేశం ,గంగారెడ్డి భూమిరెడ్డి , సత్యనారాయణ రెడ్డి , ప్రకాష్ రామస్వామి, బాలయ్య, కిషన్ నాగేందర్ నాగరాజు కొమురయ్య వివిధ గ్రామాల సర్పంచ్లు.రైతులు పాల్గొన్నారు

# ఆకలి లేని సమాజం నిర్మాణం మన అందరి బాద్యత



**తిరుపతి ఉదయం న్యూస్**

ఆకలి లేని సమాజం నిర్మాణం మన అందరి బాధ్యతని,మొబైల్ ఫోన్ల ద్వారా క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఈ సేవా కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం అన్న క్యాంటీన్ ఆకలి లేని ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ముందడుగు అనే పోస్టర్ ను జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ జగదీష్, కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ విడుదల చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. అన్న క్యాంటీన్ నిర్వహణకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని సూచించారు. ప్రజలు సులభంగా విరాళాలు అందించేందుకు క్యూ ఆర్ కోడ్ సౌకర్యం ఏర్పాటు చేయబడిందని, అందరూ తమ మొబైల్ ఫోన్ల ద్వారా క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.పేదలు, కార్మికులు, అవసరమైన ప్రతి ఒక్కరికీ తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అన్న క్యాంటీన్ కార్యక్రమంను ప్రజలు విస్తృతంగా ఆదరించాలన్నారు. “ఆకలి లేని ఆంధ్రప్రదేశ్ నిర్మిద్దాం” అనే లక్ష్యంతో కొనసాగుతున్న ఈ మహత్తర కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ వేలాది మంది లబ్ధిదారులు లాభపడుతున్నారు. సమాజంలో ఎవరూ ఆకలితో ఉండకూడదనే సంకల్పంతో ప్రభుత్వం అన్న క్యాంటీన్లను సమర్థవంతంగా నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు.

## విధులకు గైర్హాజరు అయితే కఠిన చర్యలు



**- ఆన్‌లైన్ హాజరు లోపాలపై షోకాజ్ నోటీసు**

**బేతంచెర్ల : ఉదయం న్యూస్**

విధులకు గైర్హాజరు అయితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు.గురువారం బేతంచెర్ల మండలం ఆర్.కొత్తపల్లె గ్రామంలోని స్వర్ణ గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది ఆన్‌లైన్ హాజరు నమోదును పరిశీలించారు.విధులకు హాజరుకాని పంచాయతీ గ్రేడ్-5 సిబ్బంది మరియు వీఆర్వోపై షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.సిబ్బంది ఎవరెవరు ఏ విధులు నిర్వహిస్తున్నారనే అంశంపై కలెక్టర్ వివరణ కోరారు.సచివాలయంలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లను సమగ్రంగా పరిశీలించి,వాటి నిర్వహణపై సూచనలు ఇచ్చారు.సచివాలయ ఆవరణలోపరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.పబ్లిక్ పర్సెప్షన్ సర్వేలో సాధించిన పురోగతి,ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు,వాటిపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నారా లేదా అనే అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రీసర్వేకు సంబంధించి వీఆర్వో,సర్వేయర్ అందుబాటులోలేరని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా,వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మిగిలిన సచివాలయ సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.అలాగే ప్రజా ఫిర్యాదుల విభాగం పనితీరును కూడాకలెక్టర్ సమీక్షించారు.

## వైసిపి నేత జగన్ మోహన్ రెడ్డి పై ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణపై తగు చర్యలు తీసుకోవాలని స్టేషన్లో ఫిర్యాదు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఆదోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థ అధినేత రాధాకృష్ణ గారు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో భారీ నిరసన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.బిఈ నిరసన కార్యక్రమాలలో భాగంగా ఆదోని నియోజకవర్గ కేంద్రం అయిన ఆదోని పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ సాయి ప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో నిరసన కార్యక్రమం చేపట్టబడింది. ఈ కార్యక్రమంలో కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారు పాల్గొన్నారు.నిరసన కార్యక్రమం సందర్భంగా సాయి ప్రసాద్ రెడ్డి గారి నివాసం నుండి ఆదోని పట్టణంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించబడింది. ర్యాలీ అనంతరం రాధాకృష్ణ గారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా “రాధాకృష్ణ డౌన్ డౌన్”, “మహిళల అవమానాన్ని సహించము” వంటి నినాదాలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ముందుగా శ్రీమతి బుట్టా రేణుక గారు మాట్లాడుతూ, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్‌లో ప్రసారమవుతున్న “వీకెండ్ విత్ ఆర్కే” కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల కుటుంబ సభ్యులపై, ముఖ్యంగా మహిళలపై చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమైనవి, అసభ్యకరమైనవి మరియు మహిళల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని తీవ్రంగా ఖండించారు. ఇటువంటి వ్యాఖ్యలు చేయడం మీడియా నైతిక విలువలకు విరుద్ధమని పేర్కొంటూ, రాధాకృష్ణ గారిపై వెంటనే కేసులు నమోదు చేసి రాష్ట్రంలోని మహిళలందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.అదేవిధంగా రాష్ట్ర రాజధాని అంశంపై స్పందిస్తూ, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిపాదించిన వికేంద్రీకరణ విధానం రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని “మావిగ” అభివృద్ధి నమూనా ద్వారా అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. లక్షల కోట్ల రూపాయల వ్యయం చేసి అమరావతి నిర్మాణం చేపట్టడం కంటే ఇప్పటికే అభివృద్ధి చెందిన ప్రాంతాలను రాజధాని కేంద్రంగా తీసుకోవడం రాష్ట్రానికి ఆర్థికంగా మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు. అప్పుల భారం ప్రజలపై మోపడం సమంజసం కాదని స్పష్టం చేశారు.తదుపరి మాజీ ఎమ్మెల్యే శ్రీ సాయి ప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి అధినేత రాధాకృష్ణ గారు మహిళల పట్ల అవమానకరంగా మాట్లాడటం తీవ్రంగా ఖండనీయమని అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు సమాజంలో చెడు సందేశాన్ని పంపుతున్నాయని పేర్కొంటూ, ఆయనపై వెంటనే కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మహిళల గౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి వ్యాఖ్యలనైనా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు.

## పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉంటే సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుంది

**అమరావతి, ఏప్రిల్ 9**



పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉంటే సమాజం కూడా ఆరోగ్యవంతంగా ఉంటుందని,గర్భిణీలు బలమైన పోషకాహారాన్ని తీసుకోవాలని జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి తుళ్లూరు సాంబశివరావు అన్నారు. జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వివిధ రకాల వైద్య పరీక్షలకు ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు గురువారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి నెల 9వ తేదీ క్రమం తప్పకుండా గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను చేసేందుకు ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలకు ఇతర గ్రామాల నుండి గర్భిణీలు ఉదయమే ఆస్పత్రికి వస్తారని వారు ఇంటికి వెళ్లేందుకు లేట్ అవుతుందని అందువల్లనే ప్రతి గర్భిణీ స్త్రీ కడుపు నింపడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి ప్రతినిధి షేక్ లియాకత్ అలి,దాసరి విజయ్ బెన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.గర్భిణీలకు పెరుగన్నం,ఒక్కొక్కరికి రెండు కోడిగుడ్లు,రాగి జావా, డ్రైవుడ్ లడ్లు, దానిమ్మకాయలు,అరటి పండ్లు,బత్తాయి కాయలు, శనగ విత్తనాల లడ్లు తదితర పౌష్టికాహారాన్ని గర్భిణీలకు పంపిణీ చేశారు.

### కీ.శే.అంకిరెడ్డిపల్లి శివరాంరెడ్డి కుమారుడు సెంట్రల్ కస్టమ్స్ ఇన్స్పెక్టర్ గా సెలెక్ట్

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లెకు చెందిన అంకిరెడ్డిపల్లె వీరారెడ్డి(దున్నపోతుల వీరారెడ్డి)చిన్న కుమారుడైన కీర్తిశేషులు అంకిరెడ్డిపల్లె శివరాంరెడ్డి(కానిస్టేబుల్)కుమారుడు సెంట్రల్ కస్టమ్స్ ఇన్స్పెక్టర్ గా సెలెక్ట్ కావడం తో వారి బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇతను ఇంటర్ వరకు కోరుకొండ సైనిక్ స్కూల్లో చదివినట్లు వీరి బంధువులు తెలియజేశారు.వీరి తండ్రి అయిన కానిస్టేబుల్ శివరాంరెడ్డి ఆరోగ్యం సరిగా లేకపోయినా తమ కుమారుని కోసం బస్సులో కోరుకొండకు వెళ్లి కుమారుని యోగక్షేమాలు తెలుసుకొని వచ్చేవాడని వారి బంధువులు ఆవేదన చెందారు.వారి తండ్రి కష్టపడ్డ ఫలితానికి వీరి కుమారుడికి మంచి పోస్టు రావడం ఎంతో సంతోషంగా ఉందని,అయితే వారి తండ్రి లేకపోవడం చాలా బాధాకరమని వారు ఆవేదన చెందారు.



# ప్రభాస్‌తో ఆదిత్య ధర్ మూవీ

'ధురంధర్ 2' ఘన విజయం తర్వాత దర్శకుడు ఆదిత్య ధర్ పేరు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి, రికార్డుల సునామీ సృష్టించడంతో ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. తాజా సమాచారం ప్రకారం, ఆదిత్య ధర్ ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుడుతున్నారని తెలుస్తోంది. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలను కలిపి పాన్ ఇండియా స్థాయిలో ఇండియన్ సినిమాను షేక్ చేసేలా ఓ మల్టీస్టారర్‌ను తెరకెక్కించాలనే ఆలోచనలో ఉన్నారట. ఆ చిత్రంలో ప్రభాస్,సూర్య కలిసి నటించబోతున్నారని బాలీవుడ్ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ హై వోల్టేజ్ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోందని టాక్. ఇద్దరు స్టార్ హీరోలు కావడంతో వారి పాత్రలకు సమాన ప్రాధాన్యం ఉండేలా పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ను రూపొందిస్తున్నారని సమాచారం. కథ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో ఉండి, దేశ విదేశాల్లోని పలు ఇంటర్నేషనల్ లొకేషన్స్‌లో షూటింగ్ ఎ÷-లాన్ చేస్తున్నారట. ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా మార్కెట్, సూర్యకు ఉన్న నటనా ప్రతిభ ఈ రెండు కలిస్తే బాక్సాఫీస్ వద్ద భారీ సంచలనం ఖాయం అని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామా మధ్య మంచి బ్యాలెన్స్ ఉండేలా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట. అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ ఈ వార్తలు సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతూ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రభాస్, సూర్య కాంబినేషన్ నిజమైతే ఇది ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక క్రేజీ ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని ఫ్యాన్స్ ఇప్పటికే అంచనాలు పెంచుకుంటున్నారు. ఇక అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి.

# అవును పెళ్లయ్యింది.... నలుగురు పిల్లలు



విమర్శకులకు నటి త్రిష ఘాటు రిప్లై

కొన్ని రోజులుగా నటి త్రిష పేరు సోషల్ మీడియాలో వైరలవుతోన్న విషయం తెలిసిందే. నటుడు, టీవీకే అధినేత విజయ్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా త్రిష సినిమాలు మానేస్తున్నారని నటుడు చిత్రా లక్ష్మణన్ ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో చెప్పడం తీవ్ర చర్చకు దారితీసింది. దీనిపై ఆమె తనదైన స్టైల్‌లో కౌంటర్ ఇచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో ఈ వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించారు. అవును సినిమాలు మానేశాను. ఒక పెద్ద వ్యాపారవేత్తను పెళ్లి చేసుకొని నలుగురు పిల్లల్ని కన్నాను. మీ ఊహాగానాలకు ఇది సరిపోతుందా?. ఈరోజు మీరు వార్తలు రాసుకోవడానికి ఇది చాలా.. మరేదైనా జోడించమంటారా' అంటూ వ్యంగ్యంగా రాసుకొచ్చారు.. దీంతో ఆమె సినిమాలు మానేయనున్నారంటూ వస్తోన్న వార్తలకు చెక్ పడినట్లైంది. అసలేం జరిగిందంటే.. యూట్యూబ్ వేదికగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు చిత్రా లక్ష్మణన్ బదులిచ్చారు. ఇకపై సినిమాల్లో కొనసాగాలని త్రిష అనుకోవడం లేదని.. అవకాశాలనూ అందిపుచ్చుకోవడం లేదన్నారు. దీంతో ఎన్నో ఊహాగానాలు మొదలయ్యాయి. ఆమె పాలిటిక్స్‌పై ఫోకస్ పెట్టనున్నారని వార్తలు వచ్చాయి. తాజా పోస్ట్‌తో వీటికి తనదైన స్టైల్‌లో త్రిష బదులిచ్చారు. ప్రస్తుతం ఆమె సూర్య 'కరుప్పు'(తెలుగులో 'వీరభద్రుడు'), 'విశ్వంభర'లో నటిస్తున్నారు.



# అట్లీ, అల్లు అర్జున్ మూవీ పోస్టర్ విడుదల

అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. 'ఎఎ22ఎక్స్ 6'గా ఇది ప్రచారంలో ఉంది. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం దీని టైటిల్‌ను ప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని తెలుపుతూ టీమ్ పంచుకున్న పోస్టర్ అందరిలో ఆసక్తి కలిగించింది. సాధారణంగా టైటిల్ ప్రకటన అంటే హీరో లుక్‌కు సంబంధించిన పోస్టర్‌ను పంచుకుంటారు. కానీ టీమ్ మాత్రం జంతువు పంజా ఉన్న పోస్టర్‌ను షేర్ చేసింది. దీంతో ఈ సినిమా థీమ్‌పై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అట్లీ ఏం ప్లాన్ చేస్తున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ మూవీగా ఇది ముస్తాబవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతో పాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీస్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో ముగ్గురు కథానాయికలు ఉన్నట్లు తెలుస్తోంది. వారిలో దీపికా పదుకొణె పేరు ఇప్పటికే ఖరారైంది.

# అనన్య పాండే మూవీ చాంద్ మేరా దిల్



బాలీవుడ్ యువ నటి అనన్యా పాండే, 'కిల్' సినిమాతో మెప్పించిన లక్ష్య జంటగా నటిస్తున్న కొత్త సినిమా 'చాంద్ మేరా దిల్'. ఈ సినిమా మే 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. హైదరాబాద్ నేపథ్యంలో రాబోతున్న ఈ టీజర్ చూస్తుంటే.. ఇదొక స్వచ్ఛమైన క్యాంపస్ లవ్ స్టోరీ అని అర్థమవుతోంది. ముఖ్యంగా ఇంజనీరింగ్ కాలేజీలో ఆరవ్, చాందిని అనే ఇద్దరు విద్యార్థుల మధ్య మొదలైన ప్రేమ, ఆ తర్వాత వారి జీవితాల్లో ఎదురైన మలుపులు, బాధాకరమైన సంఘటనలను ఈ సినిమాలో చాలా ఎమోషనల్‌గా చూపించబోతున్నారు. మరో విశేషమేమిటంటే, ఈ సినిమా షూటింగ్ ఎక్కువ భాగం హైదరాబాద్‌లోనే జరిగింది, ఇది తెలుగు ప్రేక్షకులకు సినిమాపై మరింత ఆసక్తిని కలిగిస్తోంది. సచిన్-జిగర్ అందించిన మ్యూజిక్ సినిమాకు పెద్ద ప్లస్ కానుంది. నిజానికి ఈ సినిమా ఏప్రిల్‌లోనే రిలీజ్ కావాల్సి ఉంది, కానీ కొన్ని కారణాల వల్ల వాయిదా వేసి, ఇప్పుడు మే 22న థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు.




# చీరకట్టులో సాంప్రదాయంగా కనిపిస్తున్న మానస వారణాసి!



అలాంటి వారిలో ప్రముఖ యంగ్ బ్యూటీ మానస వారణాసి కూడా ఒకరు. ఈ మధ్యకాలంలో తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ చిన్నది..సోషల్ మీడియాలో కొంతమంది హీరోయిన్స్ గ్లామర్ తో ఆకట్టుకుంటే.. మరికొంతమంది సాంప్రదాయంగా కనిపించి మెస్మరైజ్ చేస్తున్నారు. అలాంటి వారిలో ప్రముఖ యంగ్ బ్యూటీ మానస వారణాసి కూడా ఒకరు. ఈ మధ్యకాలంలో తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ చిన్నది.. తాజాగా చీర కట్టులో కనిపించి అభిమానులను మెస్మరైజ్ చేసింది. హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన గ్రీన్ అండ్ స్కై బ్లూ కలర్ మిక్స్ శారీ కట్టిన ఈమె బ్లౌజ్ పై గోల్డెన్ కలర్ తో హెవీ ఎంబ్రాయిడరీ డిజైన్ చేశారు. ఇక నెక్ ను ఫుల్ ఫిల్ చేయడానికి డైమండ్స్ తో అందంగా డిజైన్ చేసిన నెక్లెస్ ధరించిన ఈమె.. దీనికి మ్యాచింగ్ ఇయర్ రింగ్స్ ధరించి ఆకట్టుకుంది.

# పెద్ది విడుదల జూన్‌కు మారినట్లేనా?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదల తేదీపై గందరగోళం నెలకొంది. మొదట ఈ సినిమాను ఏప్రిల్ 30న విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ, తాజా పరిణామాలు చూస్తుంటే ఆ తేదీకి రావడం కష్టమేనని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల 'చెన్నై లవ్ స్టోరీ' ఈవెంట్‌లో నిర్మాత ఎస్‌కేఎన్ సినిమా వాయిదా పడే అవకాశాలపై వ్యాఖ్యలు చేయడంతో మెగా అభిమానులు తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలపై వివాదం రేగడంతో ఆయన తర్వాత వివరణ ఇచ్చారు. మరోవైపు, 'రాకాస' టీంతో మాట్లాడిన సమయంలో 'సినిమా లేట్ అవ్వదు' అని రామ్ చరణ్ స్వయంగా చెప్పడంతో ఫ్యాన్స్ కాస్త కూల్ అయ్యారు. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులు చూస్తే వాయిదా అనివార్యంగా కనిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' సినిమా జూన్ నెలలో విడుదలయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం చిత్ర యూనిట్ రెండు తేదీలను పరిశీలిస్తోంది. జూన్ 4 లేదా జూన్ 24. ఈ తేదీల్లో ఏదో ఒకదానిని ఫైనల్ చేయాలని భావిస్తున్నారు. త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. కీలక సన్నివేశాల్లో రామ్ చరణ్ పాల్గొంటూ బిజీగా ఉన్నారు. సినిమాను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు టీమ్ కష్టపడుతోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ముఖ్య పాత్రల్లో శివరాజ్ కుమార్, జగపతిబాబు , అలాగే 'మిర్జాపూర్' ఫేమ్ దివ్యేందు శర్మ కనిపించనున్నారు. సంగీతాన్ని ఏఆర్ రెహమాన్ అందిస్తుండగా, ఇప్పటికే విడుదలైన పాటలు మంచి స్పందన పొందాయి. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా మీద అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రాగానే ప్రమోషన్స్‌ను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేలా యూనిట్ ప్లాన్ చేస్తోంది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.